**ఏపీకి రెయిన్ అలర్ట్..!**
**3 రోజులు భారీ వర్ష సూచన..**





# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ | పేజీలు : 8 | సంపుటి : 13 | - సంచిక 180 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | బుధవారం 13- 11 - 2024 | వెల–2




## మహారాష్ట్రలో పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం



ఎన్డీయే కూటమి కోసం ప్రచారం చేయనున్న ఏపీ డిప్యూటీ సీఎం

బీజేపీ కూటమిని గెలిపించాలని మహారాష్ట్ర ఓటర్లను కోరనున్న పవన్

తెలుగు వారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ నెల 16, 17 తేదీల్లో ప్రచారం

2లో

మహారాష్ట్ర పల్లె వెలుగు న్యూస్



# జగన్‌ది సైతాన్ సైన్యం



**వైసీపీ అధినేత జగన్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల నిప్పులు చెరిగారు. బడ్జెట్ సమావేశానికి కూడా జగన్ ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపే బాధ్యత జగన్‌కు లేదా అని నిలదీశారు. అసెంబ్లీకి వెళ్లకుంటే రాజీనామా చేయాలని షర్మిల కోరారు.**

-మిగతా2లో

విజయవాడ ప్రతినిధి. నవంబర్ 12 .పల్లె వెలుగు న్యూస్

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డిపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సెటైర్లు గుప్పించారు. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా జగన్ అదే పాట పాడుతున్నారని విమర్శించారు. జగన్‌ను ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని విషయం గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు అసెంబ్లీకి వెళ్లాలి కదా అని ప్రశ్నించారు. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని, మైకు ఇవ్వరని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. జగన్ పార్టీకి గతంలో 151 సీట్లు ఇస్తే ప్రజలను అన్ని విధాలా మోసం చేశారని వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు.

## జగన్ మాట తప్పాడు..

"మద్యపాన నిషేధం, పోలవరం, అమరావతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో జగన్ మాట తప్పాడు. అందుకే ప్రజలు 11 సీట్లే జగన్‌కు ఇచ్చారు. మీరు అసెంబ్లీకి వెళ్లి ఎమ్మెల్యేగా మాట్లాడాలి కదా.

మేము అధికారంలోకి రాకుంటే అసెంబ్లీకి వెళ్లమని అప్పుడు చెప్పలేదే. మీకు ప్రజలు ఓట్లు వేసింది అసెంబ్లీకి వెళ్లమనే కదా. ప్రజల తరపున గెలిచిన వారు అసెంబ్లీకి వెళ్లాలి. ఇది సరైన విధానమా... మీరు సభను అవమానిస్తున్నారా. నిన్న బడ్జెట్ సమావేశానికి కూడా వెళ్లలేదు. ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపే బాధ్యత జగన్‌కు లేదా. అసెంబ్లీకి వెళ్లకుంటే మీరు రాజీనామా చేయాలి. మళ్లీ అసెంబ్లీకి వెళ్లమని చెప్పి ఎన్నికలకు వెళ్లండి. అప్పుడు ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారు. వైసీపీ ఎమ్మెల్యేలు అందరూ అసెంబ్లీకి వెళ్లాలని కాంగ్రెస్ పక్షాన లేఖ రాశాను" అని వైఎస్ షర్మిల గుర్తుచేశారు.

## మంత్రి లోకేశ్ కృషితో రాష్టానికి మరో భారీ పెట్టుబడి

రూ. 65 వేల కోట్ల పెట్టుబడులకు రిలయన్స్ ఎనర్జీ సంసిద్ధత

నేడు సీఎం చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం

వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మంత్రిగా లోకేశ్ లక్ష్యం



# లగచర్ల ఘటన.. 55 మంది అరెస్ట్

ఫార్మాసిటీ భూముల కోసం అభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై రైతుల దాడి

2లో

కర్రలు, రాళ్లు, చెప్పులతో విరుచుకుపడిన గ్రామస్థులు

లగచర్లలో భారీ బందోబస్తు.. ఇంటర్నెట్ సేవల నిలిపివేత





## పోలీస్ శాఖకు పూర్వ వైభవం: హోంమంత్రి అనిత



పోలీస్ శాఖకు 2024- 25 బడ్జెట్‌లో రూ.8,495 కోట్ల కేటాయింపు

గత ప్రభుత్వ పాలనలో అరకొర సౌకర్యాలతో పోలీసులు ఎన్నో కష్టాలు పడ్డారన్న హోంమంత్రి

రాష్ట్రంలో కొత్తగా 4 స్పెషల్ పోలీస్ బెటాలియన్లు ఏర్పాటు చేస్తామన్న మంత్రి అనిత

2లో

## చీఫ్ విప్ లు, విప్ లను ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

అసెంబ్లీలో చీఫ్ విప్ గా జీవీ ఆంజనేయులు

మండలిలో చీఫ్ విప్ గా పంచుమర్తి అనురాధ

అసెంబ్లీలో 15 మంది... మండలిలో ముగ్గురు విప్ ల నియామకం

వివరాలు 2లో



# ఎమ్మెల్యేలతో తన అనుభవాలు పంచుకున్న సీఎం

అమరావతి ప్రతినిధి పల్లె వెలుగు న్యూస్

ఇవాళ ఏపీ అసెంబ్లీ సమావేశాలకు విరామం

ఎమ్మెల్యేలకు బడ్జెట్ పై అవగాహన కార్యక్రమం

తెలుగు రాష్ట్రాల్లో తానే సీనియర్ ఎమ్మెల్యేనన్న చంద్రబాబు

ప్రతి రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటానని వెల్లడి

-మిగతా2లో

ఇవాళ ఏపీ అసెంబ్లీ సమావేశాలకు విరామం కావడంతో ఎమ్మెల్యేలకు బడ్జెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎమ్మెల్యేల శిక్షణ తరగతులకు సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పార్లమెంటరీ రీసెర్చ్ స్టడీస్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తన రాజకీయ జీవితంలోని అనుభవాలను ఎమ్మెల్యేలతో పంచుకున్నారు.

రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడం, విలువలకు కట్టుబడి ఉండడం, ప్రజా ఉపయోగ రాజకీయాలు చేయడం వంటి అంశాలపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు రాష్ట్ర సంపదగా తయారు కావాలని అభిలషించారు. ప్రజా సమస్యల వేదికగా అసెంబ్లీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. "తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న శాసనసభ్యులందరిలో నేనే సీనియర్. ప్రతి రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటాను. అసెంబ్లీ సమావేశాలను ప్రతి ఎమ్మెల్యే సీరియస్ గా తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఇక, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... ప్రశ్నోత్తరాలు, జీరో అవర్, స్వల్పకాలిక చర్చలు తదితర అంశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన కల్పించారు.

## చంద్రబాబు, నితీశ్ లాంటి వారు ఉంటే...!:

### ఢిల్లీలో రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

చంద్రబాబు లాంటి వారు ఉంటే కాంగ్రెస్ నుంచి ఏడాదిలో ప్రధాని వస్తారన్న సీఎం

జనరేషన్ గ్యాప్ కారణంగా ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని వ్యాఖ్య

ప్రస్తుతం స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తున్నాయన్న రేవంత్ రెడ్డి

దేశం పట్ల నిబద్ధత కలిగి ఉండటాన్ని ఏబీవీపీ నుంచి నేర్చుకున్నానని వ్యాఖ్య

వివరాలు 2లో




# బీజేపీని కుక్కతో పోల్చిన మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్

మహారాష్ట్ర ప్రతినిధి పల్లె వెలుగు న్యూస్

బీజేపీని కుక్కలా మార్చే సమయం ఆసన్నమైందన్న నానా పటోలే

ఓబీసీలంటే బీజేపీకి ఎంతమాత్రమూ గౌరవం లేదన్న కాంగ్రెస్ చీఫ్

ఓబీసీలను కుక్కలు అంటున్న బీజేపీకి దాని స్థానమేంటో చెప్పే సమయం వచ్చిందన్న పటోలే

పటోలే వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన బీజేపీ నేత కిరిట్ సోమయ

-మిగతా2లో



మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలే మరో వివాదానికి తెరలేపుతూ బీజేపీని కుక్కతో పోల్చారు. అకోలాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలోని మహావికాస్ అఘాడీ ప్రభుత్వాన్ని పడగొట్టిన బీజేపీని లక్ష్యంగా చేసుకుని మాటల దాడి చేశారు. మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తనను తాను దేవుడిగా భ్రమపడుతున్నారని విమర్శించారు. ఓబీసీ కమ్యూనిటీపై బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదన్న ఆయన.. "మిమ్మల్ని కుక్కలు అంటున్న బీజేపీకి అకోలా జిల్లాలోని ఓబీసీలు ఓటేస్తారా?" అని ప్రశ్నించారు. బీజేపీని ఇప్పుడు కుక్కలా మార్చే సమయం వచ్చిందని పేర్కొన్నారు.

## ఏపీలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా

తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 5న గ్రూప్-2 మెయిన్స్

పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు సమయం సరిపోదన్న అభ్యర్థులు

ఏపీపీఎస్సీకి విజ్ఞప్తి చేసిన పలువురు ఎమ్మెల్సీలు

అందరి విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ఏపీపీఎస్సీ

ఫిబ్రవరి 23న గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా

2లో

# జగన్‌ది సైతాన్ సైన్యం..

**సోషల్ మీడియా పోస్ట్‌లపై షర్మిల ఫైర్..**

"సోషల్ మీడియా పోస్ట్‌లపై షర్మిల స్పందించారు. నేను కూడా సోషల్ మీడియా బాధితురాలినే. నామీద, అమ్మ విజయమ్మ, సునీతల మీద నీచంగా పోస్ట్‌లు పెట్టించింది జగనే. ఆయన ప్రోద్బలంతో నాపై నీచంగా పోస్ట్‌లు పెట్టారు. సోషల్ మీడియాలో ఇలాంటి పోస్ట్‌లు ఆగాలి. కొన్ని సంవత్సరాలుగా సైతాన్ సైన్యాన్ని వైసీపీ ఏర్పాటు చేసుకుంది. ఇది సహించరాని విషయం.. నా క్యారెక్టర్‌పై విమర్శలు చేస్తారా. ధైర్యం ఉంటే నేరుగా వచ్చి మాట్లాడాలి.. నీచమైన పోస్ట్‌లు ఏంటి. పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. సోషల్ మీడియా పరిధిలో పోస్ట్‌లు ఉండాలి. పరిధి దాటితే తప్పకుండా చర్యలు ఉండాలి. పోస్ట్‌లు పెట్టిన వారితోపాటు వెనుక ఉన్నవారిని పట్టుకోవాలి. జగన్, అవినాష్ ఎవరు ఉన్నా విచారించి శిక్షించాలి. పోలీసులు విచారణ చేసి అందరినీ అరెస్టు చేయాలి. పోలీసు వ్యవస్థను సొంతానికి వాడుకుంది జగనే. ఇప్పుడు పోలీసులను హెచ్చరించడం హాస్యాస్పదంగా ఉంది. మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ కలలు గంటున్నాడు. పోలీసులను బెదిరిస్తున్నారంటే వీరికి అహంకారం తగ్గలేదు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేసి అరెస్టు చేయాలి" అని షర్మిల పేర్కొన్నారు.

**ఇది ప్రజా వంచన బడ్జెట్...**

"ఏపీ ప్రభుత్వం నిన్న బడ్జెట్ ప్రవేశ పెట్టింది. చంద్రబాబు అపార అనుభవం, మేధస్సు గురించి గొప్పగా చెప్పారు. కానీ ఇది బడ్జెట్టా, మ్యానిఫెస్టోనా అనేది ప్రజలకు అర్థం కాలేదు. ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవు, స్పష్టత లేదు. చంద్రబాబు గొప్పగా సూపర్ సిక్స్‌ను చెప్పుకున్నారు. వీటి అమలుకు లక్షా ఇరవై వేలకోట్ల రూపాయలు అవసరమని అంచనా వేశారు. కోటి మంది మహిళలకు మహిళా శక్తి కింద నెలకు రూ. 1500 అన్నారు. తల్లికి వందనం పేరుతో 80 లక్షల మంది బిడ్డలకు రూ.12 వేల కోట్లు ఖర్చు అయ్యే పథకం. దీనికి రూ.2400 కోట్ల రూపాయలే కేటాయించారు. మహిళలకు ఉచిత బస్సుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదు. 30 లక్షల మందికి నెలకు రూ 400 కోట్లు ఖర్చు అయ్యే పథకం ఇది. 52లక్షల మంది రైతులకు రాష్ట్రం తరపున రూ, 8 వేల కోట్లకు గానూ రూ. 4 వేలకోట్లే కేటాయించారు. నిరుద్యోగ భృతి కింద రూ.3000 నెలకు ఇస్తాం అన్నారు .. కేటాయించలేదు. ఏడాదికి 8 లక్షల ఇళ్లు అన్నారు.. కేవలం 4000 కోట్లే కేటాయించారు. ఉచిత గ్యాస్ సిలిండర్‌లకు రూ. 4వేల కోట్లు ఖర్చు అవుతుంటే రూ.900 కోట్లే కేటాయించారు. సున్నా వడ్డీకే రుణాలు అన్నారు.. అదీ అమలు చేయడం లేదు. ఎన్నికల్లో గెలవడానికి మాత్రమే చంద్రబాబు వాగ్దానం చేశారా. వాటిని అమలు చేసి, ప్రజల కష్టం తీర్చే బాధ్యత లేదా. విద్యుత్ బిల్లులకు కూడా 40 శాతం పెంచి వసూల్ చేస్తున్నారు. ప్రధాని మోదీకి కొమ్ము కాస్తున్న చంద్రబాబు విద్యుత్ భారం రద్దు చేయించ లేకపోయారు. ఇది ప్రజల బడ్జెట్ కాదు... ఓట్ల కోసమే వాగ్దానాలు. ఇక వైసీపీ ప్రభుత్వానికి, మీకూ తేడా ఏమిటి. జగన్ అన్ని అప్పులు చేశారని, కట్టాలని చంద్రబాబుకు తెలియదా. ఇది ప్రజా వంచన బడ్జెట్‌గా పరిగణిస్తున్నాం" అని షర్మిల విమర్శలు చేశారు.

# చీఫ్ విప్ లు, విప్ లను ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

ఏపీ ప్రభుత్వం అసెంబ్లీ, శాసనమండలిలో కీలక పదవులు భర్తీ చేసింది. అసెంబ్లీ, మండలిలో చీఫ్ విప్ లు, విప్ లను ప్రకటించింది. అసెంబ్లీలో 15 మందిని, మండలిలో ముగ్గురిని విప్ లు గా నియమించింది.

**అసెంబ్లీలో చీఫ్ విప్:** జీవీ ఆంజనేయులు
**శాసనమండలిలో చీఫ్ విప్:** పంచుమర్తి అనురాధ

**అసెంబ్లీలో విప్ లు...**

1. బొండా ఉమ (టీడీపీ)
2. కాలవ శ్రీనివాసులు (టీడీపీ)
3. యార్లగడ్డ వెంకట్రావు (టీడీపీ)
4. ఆదినారాయణరెడ్డి (బీజేపీ)
5. బొమ్మిడి నాయకర్ (జనసేన)
6. బెందాళం అశోక్ (టీడీపీ)
7. రెడ్డప్పగారి మాధవి (టీడీపీ)
8. అరవ శ్రీధర్ (జనసేన)
9. తంగిరాల సౌమ్య (టీడీపీ)
10. దాట్ల సుబ్బరాజు (టీడీపీ)
11. దివ్య యనమల (టీడీపీ)
12. పీజీవీఆర్ నాయుడు (టీడీపీ)
13. తోయక జగదీశ్వరి (టీడీపీ)
14. బొలిశెట్టి శ్రీనివాస్ (జనసేన)
15. వీఎం థామస్ (టీడీపీ)

**మండలిలో విప్ లు...**

1. వేపాడ చిరంజీవి (టీడీపీ)
2. పి.హరిప్రసాద్ (జనసేన)
3. కంచర్ల శ్రీకాంత్ (టీడీపీ)

విప్ ల జాబితాలో... జనసేన నుంచి ముగ్గురు అసెంబ్లీ విప్ లు గా నియమితులు కాగా, బీజేపీ నుంచి ఒకరికి అవకాశం దక్కింది. అలాగే, మండలిలో జనసేన నుంచి ఒకరికి విప్ గా అవకాశం లభించింది.

ఇక అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ పదవిని ఇంకా ప్రకటించాల్సి ఉంది.

# చంద్రబాబు, నితీశ్ లాంటి వారు ఉంటే...!

చంద్రబాబు, నితీశ్ కుమార్ లాంటి వారు మద్దతిస్తే కాంగ్రెస్ పార్టీ నుంచి ఏడాది లోగా ప్రధానిమంత్రి వస్తారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఇంటర్వ్యూలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా, కాంగ్రెస్ నుంచి తదుపరి ప్రధాని రావడానికి ఇంకెంత కాలం పడుతుందని మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. దీనికి రేవంత్ రెడ్డి పైవిధంగా సమాధానం ఇచ్చారు.

**స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తున్నాయి**

జనరేషన్ గ్యాప్ కారణంగా ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తున్నాయని ఆయన ఆసక్తికర పోలిక తెచ్చారు. గతంలో ఇంట్లో అమ్మ, నానమ్మ భోజనం పెడితే తినేవారని... ఇప్పుడు స్విగ్గీలో ఆర్డర్ పెడితే రెండు నిమిషాల్లో వస్తుందన్నారు. ఇప్పుడు రాజకీయాలు అలాగే ఉన్నాయన్నారు. ప్రస్తుతం సిద్ధాంతపరమైన రాజకీయాలు తక్కువగా ఉన్నాయన్నారు.

ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా ఇప్పటి వరకు తెలంగాణలోని భద్రాచల రాముడి దర్శనం చేసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ, తెలంగాణ మధ్య ఉన్న నీటి సహా ఇతర సమస్యలపై విన్-విన్ పద్ధతిలో పరిష్కరించుకోవాల్సి ఉందని చెప్పారు.

గత లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ 400కు పైగా సీట్లు గెలుచుకుంటామని చెప్పిందని, కానీ 240 వద్ద ఆగిపోయిందన్నారు. ఇది బీజేపీ ఓటమిగా తాను భావించడం లేదని... మోదీ ఓటమే అన్నారు. కాంగ్రెస్ వరుసగా ఓడిపోతున్నప్పటికీ రాహుల్ గాంధీ ఫీల్డ్‌ను వదలలేదన్నారు.

**ఏబీవీపీలో దేశం పట్ల నిబద్ధతను నేర్చుకున్నా**

ఏబీవీపీలో తాను దేశం పట్ల నిబద్ధతతో ఎలా ఉండాలో నేర్చుకున్నానని, తెలుగుదేశంలో అభివృద్ధి, సంక్షేమం గురించి తెలుసుకున్నానని, కాంగ్రెస్‌లో సామాజిక న్యాయం ఉందని వ్యాఖ్యానించారు. ఉత్తరాది నుంచి ఏ సెలబ్రిటీని మీ క్యాంపెయిన్ కోసం తీసుకోవాలనుకుంటారని మీడియా ప్రతినిధి నలుగురి పేర్లను రేవంత్ రెడ్డి ముందు ఉంచారు. అయితే బాలీవుడ్, క్రికెట్ క్రీడాకారులను ప్రజలు చూసేందుకు మాత్రమే వచ్చారని, కానీ ఓట్లు మాత్రం పడవన్నారు.

# ఏపీలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా

ఏపీలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా పడ్డాయి. వచ్చే ఏడాది జనవరి 5న జరగాల్సిన ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ఫిబ్రవరి 23కి వాయిదా వేశారు.

పరీక్ష తేదీ ప్రకటించినప్పటి నుంచి పరీక్ష నిర్వహించే తేదీ మధ్య కనీసం 90 రోజుల పాటు సమయం ఉండాలి. అయితే, ఈసారి ఆ సమయం 60 రోజులే ఉండడంతో, పరీక్షకు సన్నద్ధం కాలేమన్న ఆందోళన గ్రూప్-2 అభ్యర్థుల్లో వ్యక్తమైంది. దాంతో వారు ఏపీపీఎస్సీ చైర్ పర్సన్ అనురాధను కలిసి, గ్రూప్-2 మెయిన్స్ పరీక్షల తేదీని మార్చాలని, పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు తమకు మరికొంత సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

మరోవైపు, ఉత్తరాంధ్రకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు కూడా ఏపీపీఎస్సీ చైర్ పర్సన్ ను కలిసి, మెయిన్స్ పరీక్షను మరికొన్ని రోజుల పాటు వాయిదా వేయాలని గ్రూప్-2 అభ్యర్థుల తరఫున కోరారు. అదనంగా మరో 30 రోజుల సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, పలువురు ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఏపీపీఎస్సీకి ఇదే తరహా విజ్ఞప్తులు చేశారు.

ఈ నేపథ్యంలో, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న ఏపీపీఎస్సీ చైర్ పర్సన్ అనురాధ గ్రూప్-2 మెయిన్స్ ను మరో తేదీకి వాయిదా వేయాలని నిర్ణయించారు. ఈసారి గ్రూప్-2 ప్రిలిమ్స్ కు 4.04 లక్షల మంది




హాజరుకాగా, 92 వేల మంది మెయిన్స్ కు అర్హత సాధించారు.

## అక్షరాస్యతా పెంచేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి...

బనగానపల్లె పట్టణంలోని స్థానిక పొదుపు భవనం హాలునందు వయోజన విద్య అక్షరాస్యత బిఉల్లాస్ కు సంబంధించిన ట్రైనింగ్ ప్రోగ్రాం డి ఆర్ డి ఏ బివెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్.అడ్డాకుల శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మండల ఎంపిడిఓ . బి వెంకటరమణ ఈ ప్రోగ్రామ్ కు చైర్మన్ గా ఉంటూ ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళలకు వయోజన విద్య ప్రాముఖ్యత గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆది నరసింహుడు, ఎంఈఓ స్వరూప ఐ సి డి ఎస్ డిపార్మెంట్ సూపర్వైజర్ శా లమ్మ, రామ సుంకమ్మ వెలుగు సిబ్బంది సీసీలు, 72 గ్రామ సంఘాల నుండి వివోఎస్ %ఆ% 182 మంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

### డీఎంహెచఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

**పుట్టపర్తిరూరల్, నవంబరు 12 పల్లె వెలుగు న్యూస్** ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఆశావర్కర్ల యూనియన, సీఐటీయూ నాయకులు డిమాండు చేశారు. మంగళవారం ఈ మేరకు స్థానిక సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ ఎదురుగా ఉన్న జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డీఎంహెచఓ మంజువాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు ఈఎస్ వెంకటేసు మాట్లాడుతూ... గతప్రభుత్వం హయాంలో పోరాటాల ద్వారా సాధించుకున్న పలు డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. ఏపీ ఆశావర్కర్ల యూనియన, సీఐటీయూ రాష్ట్రప్రభుత్వ ప్రతినిధి ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో ఒప్పందాల మేరకు జీఓను విడుదల చేయాలన్నారు. ఇందుకు సంబందించి ఈనెల 18న రాష్ట్రవ్యాప్తంగా అన్నిమండల ఆర్డీఓ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.



కార్యక్రమంలో ఆశావర్కర్ల యూనియన జిల్లా గౌరవాధ్యక్షుడు సాంబశివ, వ్యవసాయి కార్మికసంఘం సభ్యులు వెంకటేసు, ఆశావర్కర్ల యూనియన సభ్యులు మహాలక్ష్మీ, హనుమక్క, అంజినమ్మ,రాజేశ్వరి, రజియా, గాయత్రీ పాల్గొన్నారు.

## రాష్ట్ర జట్టులో చోటు

### ట్రోఫీతో జ్యోతిక, పీడీ సుహాసిని

**నంబులపూలకుంట, నవంబరు12 పల్లె వెలుగు న్యూస్** : మండలంలోని తూర్పునడింపల్లి జిల్లాపరిషత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జ్యోతిక రాష్ట్రస్థాయి జూనియర్ కబాడ్డీ జట్టులో స్థానం సంపాదించినట్లు పీడీ సుహాసిని పేర్కొన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు తరపున బాపట్లలో జరిగిన కబాడ్డీ



పోటీల్లో పాల్గొన్న జ్యోతిక ప్రతిభ చాటిందన్నారు. ఆమెను ప్రధానోపాధ్యాయుడు మురళీక్రిష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

# మహారాష్ట్రలో పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం..

మహారాష్ట్ర లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ నెల 20న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలన్నీ ప్రచారాన్ని ఉద్ధృతం చేశాయి. ఈ క్రమంలోనే బీజేపీ అధిష్ఠానం మహారాష్ట్ర ఎన్నికల్లో జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించింది. తెలుగు వారు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో పవన్ కళ్యాణ్ తో ప్రచారం చేయించనుంది. ఈ నెల 16, 17 తేదీల్లో పవన్ కళ్యాణ్ మహారాష్ట్రలో వివిధ ప్రాంతాల్లో బీజేపీ కోసం ప్రచారం చేయనున్నారు.

ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన విషయం తెలిసిందే. ఎన్డీయే కూటమిలో భాగమైన జనసేన.. ప్రస్తుతం మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీకి సహకరించనుంది. రెండు రోజుల పాటు ప్రచారం చేసేందుకు పవన్ కళ్యాణ్ సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇందుకోసం బీజేపీ సీనియర్ నేతలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది

## మంత్రి లోకేశ్ కృషితో రాష్టానికి మరో భారీ పెట్టుబడి

రాష్ట్రానికి పెట్టుబడుల కోసం మంత్రి నారా లోకేశ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. రానున్న 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ఉద్యోగాల కల్పన సబ్ కమిటీ చైర్మన్‌గా లోకేశ్ ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నారు. అమెరికా పర్యటనకు ముందు ముంబైలో రిలయన్స్ సంస్థతో జరిపిన చర్చలు ఫలవంతం అయ్యాయి. ఆయన కృషితో రాష్ట్రంలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సిద్ధమైంది. గుజరాత్ తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏపీలో మాత్రమే ఇంత పెద్దఎత్తున పెట్టుబడులకు సిద్ధమైంది. ఏపీలో 500 అధునాతన బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతోంది.

అమెరికా పర్యటనకు ముందు ముంబైలో పలువురు పారిశ్రామిక వేత్తలతో లోకేశ్ భేటీ అయ్యారు. ఆ సమయంలో రిలయన్స్ చైర్మన్ ముకేశ్ అంబానీ, రిలయన్స్ క్లీన్ ఎనర్జీకి నేతృత్వం వహిస్తున్న అనంత్ అంబానీని కూడా కలిశారు. గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఎనర్జీ రంగాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో పెట్టబడులకు సంబంధించి అనంత్ అంబానీ, లోకేశ్ మధ్య అప్పుడే ఓ అవగాహన కుదిరింది. రాష్ట్రంలో పెట్టుబడులకు పూర్తిస్థాయి రోడ్ మ్యాప్‌తో ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో అమరావతిలో ఏపీ పరిశ్రమల శాఖ, రిలయన్స్ ఇండస్ట్రీస్ మధ్య అవగాహన ఒప్పందం చేసుకోనున్నారు.

లోకేశ్ కృషితో ఇప్పటికే ఏపీలో సౌర, పవన విద్యుత్ రంగంలో రూ. 40 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు టాటా పవర్ ముందుకు వచ్చింది. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ కోసం ఎటువంటి హడావుడి లేకుండా లోకేశ్ జరుపుతున్న చర్చలపై దేశవ్యాప్తంగా పరిశ్రమ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. స్టీల్ దిగ్గజం ఆదిత్య మిట్టల్‌తో ఒక్క వీడియో కాన్ఫరెన్స్‌తో రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడిని ఖరారు చేయడం, తాజాగా రిలయన్స్ పెట్టుబడులపై ఏపీ పారిశ్రామక వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిలయన్స్ పెట్టుబడులతో రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,50,000 మంది ఉపాధి అవశాకాలు లభించనున్నాయి.

క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టబడులు పెట్టేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రయత్నిస్తోందని తెలుసుకున్న లోకేశ్ వారిని రాష్ట్రానికి రప్పించేందుకు ఒక మిషన్ మోడ్‌లో పనిచేశారు. ముంబైలో చర్చల తర్వాత కేవలం 30 రోజుల వ్యవధిలోనే పెట్టుబడులు కార్యరూపం దాల్చాయి. 'ఏపీ ప్రభుత్వ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజెనెస్'కు ఈ పెట్టుబడులే నిదర్శనం. అనేక ప్రోత్సాహకాలతో ఏపీ ప్రభుత్వం క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చింది. క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టబడులు తీసుకువచ్చి, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారు.

## ఎమ్మెల్యేలతో తన అనుభవాలు పంచుకున్న సీఎం

స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రశ్నోత్తరాల్లో అవకాశం రాకపోతే... లఘు చర్చలు, జీరో అవర్ లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయత్నించడం ద్వారా నియోజకవర్గ సమస్యలకు పరిష్కారం చూపొచ్చని అన్నారు. ప్రతి ఒక్క ఎమ్మెల్యే అసెంబ్లీ నియమనిబంధనలు తెలుసుకోవాలని అయ్యన్న స్పష్టం చేశారు.

## లగచర్ల ఘటన.. 55 మంది అరెస్ట్

వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. అభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై దాడి కేసులో 55 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే, దుద్యాల, కొడంగల్, బొంరాస్‌పేట మండలాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. లగచర్లలో పోలీసులను మోహరించారు.

ఫార్మాసిటీ ఏర్పాటుకు స్థల సేకరణ కోసం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో నిన్న ప్రజాభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు. ఫార్మాసిటీకి భూములు ఇచ్చేందుకు సిద్ధంగా లేని గ్రామస్థులు కలెక్టర్ సహా అధికారులపై కర్రలు, రాళ్లతో దాడిచేశారు. ఈ దాడి నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ తప్పించుకున్నారు. కలెక్టర్, అధికారుల కార్లను రైతులు ధ్వంసం చేశారు.

ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిని పట్టుకుని కర్రలు, రాళ్లతో దాడిచేయడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వారి నుంచి తప్పించుకున్న వెంకట్‌రెడ్డి పొలాల వెంట పరుగులు పెట్టారు. ఆయనను కాపాడేందుకు ప్రయత్నించిన డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డిపైనా రైతులు దాడి చేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ దాడిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలో దాడికి పాల్పడిన 55 మందిని గుర్తించిన పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పోలీస్ శాఖకు పూర్వ వైభవం: హెూంమంత్రి అనిత

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పోలీస్ శాఖకు 2024- 25 బడ్జెట్‌లో రూ.8,495 కోట్లు కేటాయించడం జరిగిందని హెూంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో అర కొర సౌకర్యాలతో పోలీసులు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలీస్ శాఖలో ప్రక్షాళన చేపట్టిందన్నారు. పోలీసు బలగాల ఆధునికీకరణ, మౌలిక వసతుల కోసం ఇప్పటికే రూ.62 కోట్ల నిధులు విడుదల అయ్యాయన్నారు.

శ్రీకాకుళం, చిత్తూరు, ప్రకాశం, రాజమహేంద్రవరంలో కొత్తగా 4 స్పెషల్ పోలీస్ బెటాలియన్లు ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని పట్టిపీడించిన మాదక ద్రవ్యాలను రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నారు. అందుకే యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. డ్రగ్స్ కేసుల సత్వర పరిష్కారానికి 13 ఫాస్ట్ ట్రాక్ ఎన్డీపీఎస్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

విద్యార్థులను మత్తుకు బానిసలు కాకుండా ఉంచేందుకు ఉన్నత విద్యా సంస్థల్లో 3,172 యూనిట్లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రతి జిల్లాలో సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. మహిళల రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకంగా 300 మంది సిబ్బందితో ఉమెన్ హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి అనిత తెలిపారు.

## బీజేపీని కుక్కతో పోల్చిన మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్

మహారాష్ట్ర నుంచి బీజేపీని పారదోలే సమయం ఆసన్నమైందన్న నానా పటోలే.. పలు అబద్ధాలతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు దాని స్థానమేంటో చెప్పే సమయం ఆసన్నమైందని చెప్పారు. బీజేపీ నేతలు తమనుతాము దేవుడిగా, విశ్వగురుగా అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఫడ్నవీస్ కూడా తనకు తాను దేవుడినని అనుకుంటున్నారని విమర్శించారు.

నానా పటోలే వ్యాఖ్యలపై బీజేపీ నేత, మాజీ ఎంపీ కిరిట్ సోమయ తీవ్రంగా స్పందించారు. ఓటమితో నిరాశ, నిస్పృహల్లో ఉన్న కాంగ్రెస్ నేతలు బీజేపీ వారిని కుక్కలుగా పిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ఈ నెల 20న మహారాష్ట్ర ఎన్నికలు జరగనున్నాయి. అధికార మహాయుతి, ప్రతిపక్ష మహావికాశ్ అఘాడీ కూటమి మధ్య హెూరాహెూరీ పోటీ తప్పేలా కనిపించడం లేదు.

# స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయండి.



**స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య**

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్** తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ప్రాజెక్టుల నిర్మాణ కంపెనీ ప్రతినిదులు, స్మార్ట్ సిటీ అధికారులతో మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య సమీక్షా సమావేశం నిర్వహించారు. నాలుగు మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు, సిటీ ఆపరేషన్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, శ్రీనివాస సేతు పనులపై అఫ్కాన్స్, మల్టి లెవల్ కార్ పార్కింగ్ నిర్మాణ సంస్థల ప్రతినిదులు పనుల పురోగతిపై వివరించారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు అన్ని ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సిటీ ఆపరేషన్ సెంటర్ పనులు వేగవంతం చేసి ఇచ్చిన గడువు లోపు పూర్తి చేయాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు



ప్రారంభించాలని అన్నారు. శ్రీనివాస సేతు లో పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, ఈ.ఈ.చంద్రశేఖర్, డి.ఈ. లు రాజు, మధు, లలిత, ఏఈకాం ప్రతినిదులు బాలాజీ, అనిల్, వివిధ ప్రాజెక్టుల సంస్థల ప్రతినిధులు, స్మార్ట్ సిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

**– సిఐ మల్లికార్జున గుప్త**

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 12 .పల్లె వెలుగు న్యూస్** ):క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నంద్యాల ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్త తెలిపారు. నంద్యాల పట్టణం లోని నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు క్రిడోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్త మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమేనని, క్రీడల తో కుటుంబంతోపాటు దేశకీర్తిని నలుదిశలా చాటవచ్చని,క్రీడల ఆవశ్యకత గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మన్ కృష్ణ సాయి రోహిత్ మాట్లాడుతూ ఒక మంచి క్రీడాకారుడు తన కుటుంబానికే కాకుండా దేశానికి కూడా పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టగలరని

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందింపజేసి ఒత్తిడిని దూరం చేస్తాయని, క్రీడలు ప్రతి ఒక్కరిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు.ఈ సందర్భంగా నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఆనంద్ గుప్త, శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరికి పని ఒత్తిడి ఉండటం సహజమని, ఈ పరిస్థితి నుండి బయటపడటానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు.యువకులు క్రీడల ఆటల పట్ల ఉత్సాహం



చూపాలన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయండి







**రోజు 50 సీసీ రోడ్ల నిర్మాణ పనులు గ్రౌండింగ్ కావాలి**

**సాధించాలనే తపన ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదు**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 12 .పల్లె వెలుగు న్యూస్** :పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలలో శంకుస్థాపన చేసిన 1026 సిసి రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పంచాయతీరాజ్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సిసి రోడ్ల నిర్మాణ పనులపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు, ఈఈ రఘురామిరెడ్డి, డిఈ, ఏఈలు, సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు జిల్లాలో 1023 సీసీ రోడ్లు, 3 బీటీ రోడ్లను దాదాపు 86 కోట్ల రూపాయలతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు పంచాయతీరాజ్ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సిమెంట్ రోడ్ల నిర్మాణాల పనుల్లో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నత విద్యను అభ్యసించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లుగా ఎంపిక అయ్యారని... చేయాలన్న తపన ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదని చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు పూర్తి స్థాయి శ్రద్ధ పెట్టాలన్నారు. అన్ని పారామీటర్లలో జిల్లాను మొదటి ఐదు స్థానాల్లో ఉంచేందుకు ప్రయత్నించాలన్నారు. చేపట్టిన నిర్మాణ పనులను మొక్కుబడి రీతిలో కాకుండా పూర్తి చేయాలన్న తపనతో పనిచేసి మీ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పురమాయించిన పనులు నిర్ణీత వ్యవధిలో పూర్తయితే ప్రయోజనం ఉంటుంది కానీ ఆలస్యంగా చేస్తే ఎలాంటి గుర్తింపు ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే సిమెంట్ రోడ్ల నాణ్యత కాల పరిమితి 30 సంవత్సరాల ఉంటుందని నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. రోడ్లతో పాటు సైడ్ డ్రైన్ లనుకూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో హార్టికల్చర్ ప్లాంటేషన్, లేబర్ బడ్జెట్, అపార్ ఐడి, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, జాతీయ రహదారుల భూసేకరణ, తదితర పారామీటర్ల ప్రగతిలో వెనుకబడి ఉన్నామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.జిల్లాలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించి 1026 పనులలో 284 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని నిర్మాణాల ప్రగతి ఆశించిన రీతిలో లేదని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ చివరి తేదీ నాటికి అన్ని రోడ్లు పూర్తి కావాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేస్తూ రోజువారి లక్ష్యాన్ని కేటాయించారు. ఏజెన్సీలు, సిమెంటు, ఇసుక ఇతర మెటీరియల్ ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. రెండు రోజుల్లో రోడ్డు నిర్మాణ పని పూర్తవుతుందని... కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు పూర్తిస్థాయి శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆళ్లగడ్డలో 240 రోడ్డు నిర్మాణ పనులకు గాను 46 పనులు గ్రౌండింగ్ అయ్యాయని రోజుకు 10 పది పనుల చొప్పున గ్రౌండ్ కావడంతో పాటు ఇదివరకే గ్రౌండింగ్ అయిన పది పనులు పూర్తి కావాలని కలెక్టర్ లక్ష్యాన్ని నిర్దేశించారు. అలాగే నంద్యాలలో 101 పనులకు గాను 20 పనులు గ్రౌండింగ్ అయ్యాయని రోజుకు 5 పనులు, పాణ్యం నియోజకవర్గంలో 71 పనులకు గాను 24 గ్రౌండింగ్ అయ్యాయని రోజుకు 3 పనులు, శ్రీశైలంలో 162 పనులకు గాను 34 గ్రౌండింగ్ అయ్యాయని రోజుకు 9 పనులు, బనగానపల్లెలో 145 పనులకు గాను 75 పనులు గ్రౌండింగ్ అయ్యాయని రోజుకు 8 పనులు, డోన్ లో 64 పనులకు గాను 23 పనులు గ్రౌండింగ్ అయ్యాయని రోజుకు 3 పనులు, నందికొట్కూరులో 236 పనులకు గాను 56 గ్రౌండింగ్ అయ్యాయని రోజుకు 12 పనుల చొప్పున ప్రతిరోజు 50 పనులు గ్రౌండింగ్ కావడంతో పాటు ఇదివరకే చేపట్టిన 50 నిర్మాణ పనులు పూర్తికావాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈనెల 23 వ తారీఖున పూర్తి అయిన పనులను స్థానిక ప్రజాప్రతినిధులచే ప్రారంభోత్సవాలు నిర్వహించుకోవాలన్నారు. ఈ నెలాఖరులోగా ఇసుక డిపోలకు మినరల్ డిపో లైసెన్స్ లు మంజూరు చేసి ఇసుక స్టాక్ పెడతామని బల్క్ బుకింగ్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామన్నారు. సీసీ రోడ్ల నిర్మాణాల ప్రగతికి సంబంధించి ప్రతి గురువారం కేటాయించిన లక్ష్యం పైననే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రగతిని సమీక్షిస్తానన్నారు. చేపట్టిన నిర్మాణ పనులపై నిఘా ఉంటుందని సీఎం గారు ప్రత్యక్షంగా పర్యవేక్షించి సమీక్షించే అవకాశం ఉందన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సిసి రోడ్ల నిర్మాణ పనులను చాలెంజె గా తీసుకొని లక్ష్యాన్ని మించి అధిగమించాలని కలెక్టర్ ఆదేశించారు.

## నంద్యాల 42 వార్డులో జరుగుతున్న సభ్యత్వ నమోదు

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 12 .పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల నియోజకవర్గంలో జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు పోతురాజు రవికుమార్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొని పరిశీలించారు.ఈ సందర్భంగా నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ పోతురాజు రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్లో నంద్యాల నియోజకవర్గ మొదటి స్థానంలో ఉందని తెలియజేశారు అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా నంద్యాల నియోజకవర్గ 8వ స్థానంలో ఉందని తెలియజేశారు గతంలో కంటే మెరుగ్గా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై ప్రజలు తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకుంటున్నారని తెలియజేశారు . ఈ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కి , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# కర్నూలు జిల్లాకు దక్కిన రాష్ట్ర కురుబ చైర్మన్ పదవి గర్వకారణం .



**పల్లె వెలుగు న్యూస్ గడివేముల** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పొరేషన్ నామినేట్ పదవులలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కు చెందిన ఆదోని నియోజకవర్గం నివాసి అయిన మాన్వి దేవేంద్రప్పకు ఎంపీ బస్తి పాటి నాగరాజు సహాయ సహకారాలతో కురుబ కురుమ రాష్ట్ర చైర్మన్ పదవి ఇవ్వడం గర్వకారణమని కురువ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు పాపారాయుడు సంతోషం వ్యక్తం చేస్తూ గడివేముల మండలం కురువ సంఘం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.
మంగళవారం నాడు మండల కేంద్రమైన గడివేములలో విలేకరుల సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాపారాయుడు మాట్లాడుతూ మాన్వి దేవేంద్రప్ప ఆదోని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా సేవలందించి కొంతకాలం కర్నూలు జిల్లా కురుబ సంఘం అధ్యక్షునిగా కూడా పనిచేశారని ఎంతోకాలంగా తెలుగుదేశం పార్టీకి సేవలు అందించడం వలన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించి ఈరోజు చైర్మన్ పదవి ఇవ్వడం ఎంతో గణనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కురుబ కులస్తులను గుర్తించి అనంతపురం జిల్లాలో కురబ కులస్తులకు చెంది శాసన సభ్యురాలు అయిన సవితమ్మకుమంత్రి పదవి అలాగే కర్నూలు జిల్లాకు ఎంపీ స్థానం బస్తీ పాటి నాగరాజు కు కల్పించడంతో కురబ కులస్తులకు ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పవచ్చు. కురబ కులస్తులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గం కేంద్రంగా శ్రీ కనక దాసు విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీకనకదాసు అభినావ సంబంధంతో కురుబ కులస్తులకు టిటిడి బోర్డులో ఒక మెంబర్ స్థానం కలిపిస్తానని హామీ ఇచ్చి నేడు మరిచిపోయారని ఆయన అన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీలో ఏ ఒక్కరికైనా కురుబ కులానికి చెందిన వారికి ఎమ్మెల్సీ పదవి అయినా కల్పిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ గుర్తు చేశారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్ (పథకం- ఆరోగ్య పింఛన్లు) మెడికల్ బోర్డు

**ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు**



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో**......ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కొందరి పేషెంట్లకు పెన్షన్ పెంచడానికి అనుమతులు జారీ చేసింది.. వీల్ చైరు మరియు బెడ్ కు మాత్రమే పరిమితమైన పేషంట్లకు, ప్రమాదాలు జరిగిన పేషెంట్ లు మరియు మస్కులర్ డిస్ట్రఫీ ఉన్న పేషంట్లకు పెన్షన్ 5000 నుంచి 15000 కు పెంచడానికి నిర్ణయించింది.రెండు కాళ్లకు బోదకాలు వ్యాపించిన వారికి, ప్రత్యేక పరిస్థితిలో కిడ్నీ డయాలసిస్ చేసుకునే రోగులకు నిబంధనలు అనుసరించి, మరియు కిడ్నీ, కాలేయము, హార్ట్ ట్రాన్స్ ప్లాంట్ చేసుకున్న పేషంట్లకు 5 వేల నుంచి 10 వేల వరకు పెన్షన్ పెంచడం జరిగింది అని అన్నారు.అందుకోసం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్ (పథకం- ఆరోగ్య పింఛన్లు) మెడికల్ బోర్డు సర్టిఫికెట్ల జారీ కొరకు మెడికల్ టీం ప్రతి బుధవారము ధన్వంతరి హాల్లో నిర్వహించే బోర్డును సదరం 41లో నిర్వహించనున్నట్లు తెలిపారు 11 గంటల నుంచి 1:00 వరకు, ఈ సర్టిఫికెట్లు అర్హులైన వారికి ఇస్తారు.

# రెట్కతులు బీమా పరిహారం పొందాలంటే బీమా ప్రీమియం చెల్లించాలి

**కొత్తపల్లి:నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్** మండలంలోని గుమ్మడాపురం మరియు శివపురం గ్రామాల నందు మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి ఆత్మకూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఆంజనేయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబి సీజన్ నందు వేసిన పంటలకు బీమా పరిహారం పొందాలంటే బీమా ప్రీమియం చెల్లించాలని ప్రకృతి విపత్తులు అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితుల్లో పంట నష్టపోయినప్పుడు బీమా పరిహారం అందాలంటే బీమా ప్రీమియం రైతులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు వ్యవసాయ రుణాలు తీసుకొని రైతులు మరియు కవులు రైతులు గ్రామ సచివాలయాలు ఉమ్మడి సేవా కేంద్రం ద్వారా పంట బీమాను చెల్లించవచ్చని తెలిపారు ఇప్పటికే బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్న రైతుల నుంచి బీమా ప్రీమియం బ్యాంకు మినహాయించుకుంటున్నాయన్నారు డిసెంబర్ 15వ తేదీ లోపల పంట బీమా ప్రీమియం చెల్లించాలని ఆత్మకూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రైతులకు సూచించారు కొత్తపల్లి మండలం రైతు సేవా కేంద్రాల నందు విబిన్-8 మినుము విత్తనము 33శాతం సబ్సిడీ నందు అందుబాటులో ఉందని తెలియజేశారు రవిలో మినపంట సాగు చేసే రైతులు విత్తన శుద్ధి ట్రైకోడెర్మావిరిడి 8 గ్రాములు ఒక కేజీ విత్తనంతో కలిపి తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలి, అలాగే విత్తన విట్టేటప్పుడు రక్షక పంటగా జొన్న లేదా సజ్జ పంటను నాలుగు వరుసలు ఎత్తుకోవాలి, ఎర పంటగా ఆముదం మొక్కలని వేసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గుమడాపురం గ్రామ సర్పంచ్, పశు వైద్యాధికారి భువనేశ్వరి, సెరికల్చర్ ఏఎస్ఓ లింగమూర్తి గారు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏఈఓ నాగశ్రీ ,గ్రామ వ్యవసాయ సహాయకులు ఏ హెచ్ ఏ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు



## శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు ఐఐటి ఒలింపియాడ్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో విజయం



నంద్యాల బ్యూరో. నవంబర్ 12 . పల్లె వెలుగు న్యూస్ నంద్యాల క్రాంతినగర్ లోని శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు ఐఐటి ఒలింపియాడ్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో విజయం సాధించారు.అభ్యాస్ అకాడమీ వారు అక్టోబర్ నెలలో నిర్వహించిన ఐఐటి ఒలింపియాడ్ పరీక్షలో శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో విజయం సాధించారు.8వ తరగతి విద్యార్థి లోకేష్ రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంక్ సాధించాడు.7వ తరగతి విద్యార్థి సంతోష్ రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంక్ సాధించాడు.6వ తరగతి విద్యార్థి పూర్ణచంద్ర రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంక్ సాధించాడు.వీరికి పాఠశాల చైర్మన్ సుధాకర్ మెమెంటో ప్రధానం చేసి అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ "మా విద్యార్థులు సాధించిన ఈ విజయం మాకు గర్వకారణమని,మా విద్యార్థుల ప్రతిభకు ఈ విజయం తార్కాణం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , ఐఐటీ ఇంచార్జి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## పంటల సాగు పై అవగాహన. సైంటిస్ట్ డాక్టర్ ఎ. రామకృష్ణారావు -కంది-మినుము పంట- సందర్శన




జూపాడు బంగ్లా నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్ మండలం లోని పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం పారుమంచాల గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బి. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమానికి

ఆర్.ఏ.ఆర్.ఎస్. నంద్యాల ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. ఏ రామకృష్ణారావు,హాజరయ్యారు. జూపాడు బంగ్లా మండల వ్యవసాయ అధికారి బి కృష్ణారెడ్డి, ఎ. ఈ. ఓ,శేఖర్,పారుమంచాల వి. ఎ.ఎ. సంయుక్తంగా కలిసి కంది, మినుము మరియు మిరప పంటలు క్షేత్ర సందర్శన చేయడం జరిగినది.ప్రస్తుతం కంది మరియు మినుము పంటలలో 'మారుకా మచ్చల పురుగు, 'కాయ తొలిచే పురుగు' మరియు 'కాయ ఈగ' ఆశించి నష్టం కలిగి చేస్తున్నట్లు ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఏ.రామకృష్ణారావు రైతులకు తెలియజసారు.

కంది మరియు మినుము పంటలలో మారుకా మచ్చల పురుగు నివారణకు గాను పురుగుమందులైన ఎకరానికి

వేప నూనె 10000%జూజూఎ%: 200 మి.లీ లేదా మోనోక్రోటోఫాస్ 400 మి.లీ. లేదా ఎసిఫేట్ :300గ్రా. లేదా క్లోరోపైరిఫాస్: 500 మి. లీ /ఇమామెక్టిన్ బెంజోయేట్: 80గ్రా/ కోరాజన్: 60 మి. లీ./స్పినోసాడ్ : 70మి. లీ/ డెలిగేట్: 100మి. లీ వంటి పురుగు మందులను మొదటిసారిగా పూ మొగ్గ దశలో, రెండవసారి పూత దశలో, మూడవసారి కాయ ఏర్పడే దశలోకలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఏ. రామకృష్ణారావు తెలియజేశారు. డాక్టర్ ఏ రామకృష్ణారావు ప్రిన్సిపల్ సైంటిస్ట్ (సస్య రక్షణ)

**ఆర్ ఏ ఆర్ ఎస్.**
**నంద్యాల**
**మొబైల్ :986602175**

రైతుసేవా కేంద్రం నందు రైతులతో సమావేశపరిచి వ్యవసాయ శాఖ ధ్వారా రైతులకు అందించే పథకాలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా నాలుగు కేంద్రాలలో మంగళ కైసిక ద్వాదశి వేడుకలు

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 12 .పల్లె వెలుగు న్యూస్ భగవంతుడు జాతి, కుల, మత, వర్ణ, వర్గ, లింగ, ప్రాంత భేదాలకు అతీతుడని, ఆయన భక్త సులభుడని, నిర్మలమైన హృదయం ఎక్కడ ఉంటుందో అక్కడ ఉంటాడని తెలుపుటకే తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మంగళకైశిక ద్వాదశి వేడుకలు నిర్వహిస్తున్నదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నంద్యాల మండలం పొన్నాపురం, ఆళ్ళగడ్డ ఎస్సీ కాలనీ, గూడూరు ఎస్సీ కాలనీ, కల్లూరు మండలం పర్ల లోని ఎస్సీ కాలనీలలో బుధవారం ఉదయం 9 గంటల నుండి శ్రీ వేంకటేశ్వర స్వామి హోమం, సహస్రనామార్చన, నామ సంకీర్తన, మాల దాసరి వృత్తాంతం కధాగానం, భక్తులందరికీ తీర్ధ ప్రసాద వినియోగం మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నేత్రదానం



### -నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగు

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 12 . పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీవాసి పసుపుల సత్యనారాయణ మృతి చెందడంతో వారి కుమారులైన పసుపుల రవి, సుధాకర్, వెంటనే స్పందించి నేత్రదానం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్, యోగా గురువు కండే ఆనంద్ గురూజి విషయాన్ని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరికి తెలిపి కర్నూల్ నుండి రెడ్ క్రాస్ ఐ టెక్నీషియన్స్ ను పిలిపించి సత్యనారాయణ నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆర్గాన్ డొనేషన్ ఆనంద్ గురూజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరణించినప్పుడు వారి నేత్రాలను ఐ బ్యాంకుకు సమర్పించిన యెడల వారు వాటిని భద్రపరిచి అందులకు ఆపరేషన్ ద్వారా చూపులు ప్రసాదించడం జరుగుతుందని, ఇలా సేకకరించిన నేత్రాలను హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ కు పంపడం జరుగుతుందని తెలిపారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ నేత్రదానం చేసిన పసుపుల సత్యనారాయణ కుమారులను అభినందిస్తూ, ప్రతి ఒక్కరు కూడా చనిపోయిన తర్వాత నేత్రదానము చేసేటందుకు



ముందుకు రావాలని, ప్రతి ఒక్క కుటుంబ సభ్యుడు సత్యనారాయణ ఆదర్శంగా తీసుకొని, అంధత్వ నివారణ కోసం చైతన్యపరిచాలన్నారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ట్రెజరర్ నాగేశ్వరరావు, ఎన్ రామకృష్ణ, పసుపుల రవి, పసుపుల సుధాకర్, మోహన్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కాలనీలు, తండాల్లో సమస్యలపై మంత్రితో ఎమ్మెల్యే జీవీ భేటీ

విజయవాడ చీఫ్ బ్యూరో నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్ వినుకొండ నియోజకవర్గంలోని ఎస్టీ కాలనీలు, తండాల్లో సమస్యల పరిష్కారాలు, అభివృద్ధి పనుల నిమిత్తం మంగళవారం రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో సమావేశం అయ్యారు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఎస్టీ కాలనీలు, తండాల్లో సమస్యలు పరిష్కరించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని కోరారు. మంగళవారం అమరావతిలో ముఖ్యమంత్రి అధ్యక్షతన అసెంబ్లీ హాల్‌లో జరిగిన ఎన్డీయే శాసనసభా పక్షం ప్రజాప్రతినిధుల భేటీ అనంతరం మంత్రితో సమావేశమై పలు అంశాలపై ఆయన చర్చించారు. ముందుగా మంత్రివర్గంలో కీలక బాధ్యతలు దక్కించుకున్నందుకు అభినందనలు తెలియచేస్తూ వినుకొండ నియోజకవర్గం పరిధిలోని ఎస్టీ కాలనీలు, తండాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. కేంద్రం ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారా కూడా తమ నియోజవర్గం పరిధిలోని వారికి ప్రయోజనం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రహదార్లు, మంచినీరు, గృహ నిర్మాణం, విద్యుత్, మహిళా సాధికారిత, స్వయం ఉపాధి తదితరాంశాల్లో చొరవ చూపాలని కోరారు. గ్రామ పంచాయతీలకు సాధారణంగా కేటాయిస్తున్న నిధులకు తోడు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాల్సిన అవసరముందని మంత్రి సుధారాణికి ఎమ్మెల్యే జీవీ విజ్ఞప్తి చేశారు.



# రాష్ట్ర ప్రజలపై భారాలు వేస్తున్న కూటమి ప్రభుత్వంపై పోరుకు సిద్ధం కండి.








### -సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్.

బేతంచెర్ల నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కూటమి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా,రాష్ట్ర ప్రజలపై అధిక భారాలు మోపుతన్న టిడిపి కూటమి ప్రభుత్వం పై పోరుకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, పార్టీ కార్యదర్శి వర్గ సభ్యుడు ఎ.నాగరాజు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ బేతంచర్ల పట్టణ మూడో మహాసభ సందర్భంగా, బేతంచర్ల పాత బస్టాండ్ సమీపాన కీ"శే" కామ్రేడ్ భాస్కర్ రెడ్డి ప్రాంగణము నందు పార్టీ సీనియర్ నాయకులు వై ఎల్లయ్య, సిపిఎం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం పార్టీ పట్టణ మూడవ మహాసభ కామ్రేడ్ బి.రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ మహాసభ ప్రారంభోత్సవం సందర్భంగా ముందుగా, సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కీర్తిశేషులు కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అలాగే పార్టీ మహాసభ సందర్భంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ఇటీవల కాలంలో అసువులు బాసిన, పార్టీ నాయకులకు,అమరవీరులకు పార్టీ నాయకురాలు జి.శేబారాణి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో పొత్తులతో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి పార్టీ ప్రభుత్వం, వైసీపీ ప్రభుత్వ విధానాలనే అనుసరిస్తూ పరిపాలన కొనసాగిస్తుందని వారు విమర్శించారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు పూర్తి ఐన కూడా, ఎన్నికల ప్రచారం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలలో సూపర్ సిక్స్ పథకాలలో ఒక్క పింఛన్ పథకం తప్ప, మిగతా హామీలు అమలు చేయక పోవడం చాలా బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల బారాలలో ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో 17వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రజలపై మోపడానికి సిద్ధంగా ప్రణాళికలు రూపొందించిన కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజలు అర్థం చేసుకొని, వ్యతిరేకించాలని వారు తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు ప్రాణాలు అర్పించి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను కర్షకులను కట్టు బానిసలుగా చేస్తే,రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం దురదృష్టకరమని వారు అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగింపును వేగవంతం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని,ప్రజలు వ్యతిరేకించే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలని వారు కోరారు. ఈనెల 14వ తేదీ అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల ముందు నిర్వహిస్తున్న,ప్రజా పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బడుగు బలహీన వర్గాల ప్రజలు, కార్మికులు కలిసి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైబి. వెంకటేశ్వర్లు, ఎస్ గుల్జాబి, నాగేంద్రమ్మ రామాంజనేయులు, రాజబాబు, జి వేణుగోపాల్, జె శ్రీనివాసులు, కోట్ల మధుబాబు, లక్ష్మీదేవి, రమాదేవి, రామ తులసి, రమణమ్మ, నారాయణమ్మ, కళావతి, లావణ్య, సరోజ, మున్ని, చిట్టి, డబ్బాల హుస్సేన్, పూసల వెంకటరమణ, పెద్ద నరసింహులు, రామకృష్ణ,చిన్న నరసింహులు, జలంధర్ యాదవ్, ఆటో తిరుమలేష్, ఎస్ కే భాష, నారాయణ, విష్ణు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిసాన్ సభ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్





నంద్యాల ప్రతినిధి. నవంబర్ 12 . పల్లె వెలుగు న్యూస్ :నంద్యాలలో నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి దగ్గర కిసాన్ సభ జిల్లా ఆఫీసును టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ కిసాన్ సభ యాప్ రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందని వివరించడం జరిగింది. కిసాన్ సభ ప్రాజెక్ట్ సిఎస్ఐఆర్ ద్వారా అప్రూవల్ పొంది రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు రైతులకు గిట్టుబాటు ధర సబ్సిడీ ఎరువులు మంది డీలర్లు రవాణా సర్వీసులో కిసాన్ సభ యాప్ లో ఉంటాయని తెలిపారు రైతులు తమ పండించిన పంటను వృధా అవ్వకుండా సమయానికి మార్కెట్ కి తీసుకు వెళ్లడానికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ , నంద్యాల ఏడిఏ రాజశేఖర్ , ఎస్ఎస్ మాన్ పవర్ సర్వీసెస్ సీఈవో బొడ్ల శీను , రీజనల్ ఇన్చార్జ్ ముతాహర్ సుల్తానా , నంద్యాల జిల్లా ఇంచార్జ్ ఎం.వి నాయక్ , జి వెంకటసుబ్బయ్య , దాసరి శ్రీనివాసులు , లీగల్ అడ్వైజర్ రాజు మరియు నంద్యాల జిల్లా పిఆర్వోలు మండల పిఆర్ఓలు , రైతులు పాల్గొన్నారు

## హెచ్ కొట్టాల బుగ్గాని పల్లె లో పొలం పిలుస్తోంది కార్యక్రమం.




బేతంచెర్ల నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్

బేతంచెర్ల మండల పరిధిలోగల హెచ్ కొట్టాల మరియు బుగ్గానిపల్లె గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో హెచ్.కొట్టాల గ్రామం లో పొగకు, మిరప, కంది పొలాలను మరియు బుగ్గానిపల్లె గ్రామంలో కంది పంటలను పరిశీలించడం జరిగినది.

కంది పంటలో ఇప్పుడు గూడు పురుగు ఆశించినది.రైతులు గమనించి తగిన పురుగు మందులు ఎమమేక్టిన్ బెంజోస్తే నోవోలురోన్ మందులతో పాటు వేప నూనె కలుపుకొని పిచికారి చేసుకోవాలని అన్నారు. పశు వైద్యాధికారి అజయ్ కుమార్ పశు సమర్థ క శాఖా గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో హార్టికల్చర్ అసిస్టెంట్ శివ నాగేంద్ర మరియు రవి తేజ రైతులు పాల్గొన్నారు.

## దాతృత్వంలో ఆదర్శంగా నిలిచిన ఆదర్శ పాఠశాల



పాములపాడు నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్

పాములపాడు మండలం ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న లక్ష్మీ ప్రసన్న కుటుంబం గత నెలలో వచ్చిన వర్షాల కారణంగా తమ ఇంటిని కోల్పోయారు. ఇది తెలుసుకున్న పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థులు తోచినంత ఆర్థిక సాయాన్ని పోగుచేసి, ఆ ధనంతో వంటగదిలో ఉండవలసిన ప్రతి సామాగ్రిని, ఒక బీరువాను కొనుగోలు చేశారు. ఈ సహాయాన్ని పాఠశాల లిప్రిన్సిపాల్ వి నాగ రవీంద్ర మండలంలోని ఎంపీడీవో ఎన్ చంద్రశేఖర్ చేతులమీదుగా పాఠశాలలో చదువుతున్న లక్ష్మీ ప్రసన్న కుటుంబానికి అందజేసి మండలానికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల లిపిఎంసి చైర్మన్ కాంచనం వేణుగోపాల్ గారు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# నిర్దేశించిన బుకింగ్ కేంద్రాల్లో సజావుగా ఇసుక పంపిణీ జరగాలి



## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి
## ఇసుక బుకింగ్, సరఫరాపై.. డి ఎల్ ఎస్ సి(జిల్లా స్థాయి ఇసుక కమిటీ) సమావేశం
## ఇసుక సరఫరా సంబందిత అంశాల సమాచారం కోసం కంట్రోల్ రూమ్ నెం : 08562 246344

**కడప చీఫ్ బ్యూరో, నవంబర్ 12: పల్లె వెలుగు న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇసుక పంపిణీ ప్రక్రియను జిల్లాలో నిర్దేశించిన బుకింగ్ కేంద్రాల్లో సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ ఇసుక బుకింగ్, సరఫరా,ఇసుక లభ్యత వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి డి ఎల్ ఎస్ సి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి.. మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం ఏడూ ఇసుకరీచుల్లో, రెండు డీసెల్ టేషన్ పాయింట్ల వద్ద దాదాపు పది లక్షల మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో ఉందని తెలిపారు.ఇసుక రేవులు, స్టాక్ పాయింట్ల వద్ద ప్రభుత్వం నిర్ణయించిన రేట్ కార్డుల వివరాలను విసిబిలిటీ బోర్డుల ద్వారా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే జిల్లాలోని ఇసుక రీచుల వద్ద ఎంత క్వాంటిటీ బుక్ చేసుకుంటున్నారు.ఎంత నిల్వ ఉంటుంది రోజువారి డేటాను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ స్థానిక అవసరాల కోసం ఉచితంగా ఇసుకను తీసుకొళ్లేవారి వివరాలు, వెహికల్ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అలాగే ప్రతి స్టాక్ పాయింట్ వద్ద సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలాచూసుకోవాలన్నారు. అలాగే ఆర్డీవోలు తమ పరిధిలోని స్టాక్ రీచ్ లను తనిఖీ చేసి అక్కడి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. అలాగే



రియల్టర్లు బిల్డర్లతో ఉచిత ఇసుక విధానము పై సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇసుక లభ్యత వినియోగంపై ఎప్పటికప్పుడు నివేదిక పంపాలని ఆయన సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్ ప్రజలకు అందుబాటులో ఉంచి.. స్టాక్ అపాయింట్లలో ఉన్న ఇసుక లభ్యత వివరాలను విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఇసుక పంపిణీ ప్రక్రియ నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక విధానంలో గత వారంలో తీసుకున్న ప్రజల వద్ద నుండి కంట్రోల్ రూమ్ ద్వారా ఫీడ్ బ్యాక్ లను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇసుక సరఫరా సంబందిత అంశాలకు సంబంధించి.. 08562 246344 కంట్రోల్ రూమ్ నెంబర్ కు కాల్ చేసి సమాచారాన్ని స్వీకరించడం, లేదా ఫిర్యాదు చేయవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో గనులు భూగర్భ శాఖ డిడి సూర్యచంద్రరావు,జిల్లా పంచాయితీ రాజ్ అధికారిని రాజ్యలక్ష్మి,గ్రౌండ్ వాటర్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు,ఆర్టీవో శాఖ అధికారులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నందీశ్వరస్వామికి విశేషపూజ

**శ్రీశైలం నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్** లోక కల్యాణం కోసం దేవస్థానం (12.11.2024) ఆలయప్రాంగణంలోని సందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది.

ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది.

ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది.

అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత సందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు.

తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.

వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది.



తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను వందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# అడవిలోకి చొరబడుతున్న 13ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

## రంపాలు, గొడ్డళ్లలతో పాటు రెండు ఆటోలు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం

చిత్తూరు జిల్లా కల్లూరు సమీపంలోని అడవుల్లోకి ఎర్రచందనం కోసం చొరబడుతున్న 13మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు, వారి నుంచి గొడ్డళ్లు, రంపాలు, రెండు ఆటోలు, ఒక మోటారు సైకిల్ లను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ జి. బాలిరెడ్డి తెలిపారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పి. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశంలో ఆర్ఐ(ఆపరేషన్స్) కే. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐలు కేఎస్ కే. లింగాధర్, వై. విశ్వనాథ్, స్థానిక అటవీ శాఖ ఎఫ్ బీఓ పీ.శ్రీదేవిల బృందం సోమవారం చిత్తూరు జిల్లా ఐరాల అటవీ ప్రాంతానికి చేరుకున్నారని చెప్పారు. అక్కడ నిషేధిత అటవీ ప్రాంతం వద్ద అడవిలోకి చొరబడేందుకు రెండు ఆటోలలోను, ఒక మోటారు సైకిల్ పై కొంత మంది వ్యక్తులు దిగారని, వారిని టాస్క్ ఫోర్సు సిబ్బంది చట్టుముట్టడంతో కొందరు పారిపోగా, 13మందిని పట్టుకోగలిగారని వివరించారు. వారి నుంచి 4పిడిలేని ఇనుప గొడ్డళ్లు, బారిస, రంపపు చుట్టలు స్వాధీనం చేసుకున్నారని అన్నారు. వారిలో 10మంది తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన వారు కాగా,



మరొకరు కల్లకరుచ్చి జిల్లాకు చెందిన వారు, మరో ఇద్దరు చిత్తూరు టవునుకు చెందిన వ్యక్తులుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించగా, సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

# నిబంధనల ప్రకారమే... లేఅవుట్లు ఏర్పాటు చేసుకోవాలి,

## -మున్సిపల్ కమీషనర్ రమేష్ బాబు,
## నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం,

**ఆత్మకూరు నవంబర్12 పల్లె వెలుగు న్యూస్** ఆత్మకూరు పురపాలక పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్లు ఏరాటు చేసినా, అనుమతిలేని వాటిని విక్రయించిన అలాంటి వారిపై మున్సిపల్ శాఖ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ రమేష్ బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో లేఅవుట్ యజమానులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో ముఖాముఖి సమేశాన్ని కమీషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ లేఅవుట్లు వేసి రాళ్లు పాతుకోవాలంటే తప్పనిసరిగా

మున్సిపల్ అధికారులు అనుమతి తీసుకోవాలన్నారు. ల్యాండ్ కన్వర్షన్ చేసి రాళ్లు పాతి ఇతరులకు అమ్మినా అలాంటి వాటిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. లేఅవుట్ ఉన్న యజమానులు మున్సిపల్ చట్ట ప్రకారం రోడ్లు ఏర్పాటు చేయాలని, ఇష్టానుసారంగా రోడ్లను చిన్నవిగా వేస్తే సహించేది లేదన్నారు. అలాగే లేఅవుట్లలో మున్సిపాలిటికి కేటాయించాల్సిన పది శాతం స్థలాన్ని ఖచ్చితంగా ఇవ్వాలని లేదంటే అనుమతులు ఇవ్వడం కుదరదని, ఇది వరకు ఏర్పాటు చేసిన లేఅవుట్ల యజమానులు అనుమతులు లేకుండా తీసుకోవాలని తీసుకున్నవారు

కూడా ఖచ్చితంగా మున్సిపాలిటికి ఇవ్వాల్సిన స్థలాన్ని త్వరలోనే మున్సిపాలిటికి అప్పగించాలన్నారు. నిబంధనలు ప్రతి ఒక్కరికి వర్తిస్తాయని, లేదంటే మున్సిపల్ చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అయితే లేఅవుట్ యజమానులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాత్రం ఇప్పటి నుంచి నిబంధనల ప్రకారం లేఅవుట్లు వేస్తామని, ఇంత ముందుకు వేసిన వాటిని పరిగణలోకి తీసుకోరాదని వాదింగా




స్పందించిన కమీషనర్ ఇప్పటికే పట్టణంలో అక్రమణకు గురైన మున్సిపల్ స్థలాన్ని ఖాళీ చేయిస్తూ రోడ్లుకు ఇరువైపుల వెడల్పు చేయడం జరుగుతుందన్నారు. పాత, కొత్త అనేది లేకుంటా ప్రతి ఒక్క లేఅవుట్ షరతులు వర్తిస్తాయని, ప్రతి ఒక్కరు మున్సిపల్ అధికారులక సహరించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రామకృష్ణ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రషీద్, మున్సిపల్ సిబ్బంది, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, లేఅవుట్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను అక్షరాసులను చేసేందుకే... ఉల్లాస్- ఎంపిడిఓ

## -ఉల్లాస్ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం

**ఆత్మకూరు, నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్** నిరక్షరాస్యులైన ప్రతి మహిళనుఅక్షరాసులుగా తీర్చిదిద్దేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఎంపిడిఓ సుబ్రమాణ్యం అన్నారు. మంగళవారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ఏపిఎం ఉమామహేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఉల్లాస్ ప్రోగ్రాం వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ సుబ్రమాణ్యం, నోడల్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి, ఎంఇఓ బాలాజీనాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మహిళలు అక్షరాస్యులైతేనే అభివృద్ధి సాధ్యమని, మహిళ




అభివృద్దే దేశాభివృద్ధిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వయోజన విద్య ఉల్లాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయని అన్నారు. ప్రధానంగా పొదులో ఉన్న ప్రతి మహిళకు అక్షరాలు నేర్పించి అక్షరాస్యులుగా మార్చాలన్నదే ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి వాలంటీలర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. మహిళ సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకొని చదువు నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిసిలు, వాలంటీర్లు, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు,

# ఆశ్రమాల్లోని వృద్ధులకు అండగా నిలవాలి : స్ఫూర్తి మధు

## స్ఫూర్తి సేవా సమితి. డోన్ నంద్యాల జిల్లా



**డోన్ : పల్లె వెలుగు న్యూస్ నవంబర్ : 12** సొంతవారి ప్రేమకు దూరమై వృద్దాశ్రమాల్లో, అనాథ ఆశ్రమాల్లో తల దాచుకుంటున్న వృద్ధులకు నేటి తరం యువత అండగా నిలవాలని, సేవ అనేది ఆత్మ సంతృప్తిని ఇచ్చే ఉత్తమ మార్గమని స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు స్ఫూర్తి మధు అన్నారు. చలి కాలాన్ని దృష్టిలో వుంచుకొని స్థానిక సంస్థ ఆధ్వర్యంలో పద్మావతి వృద్దాశ్రమం, ఓబుళాపురం శ్రీ కాశీనాయన సేవాశ్రమం ఆశ్రమాల్లో చలికి ఇబ్బంది పడుతున్న వృద్ధులకు చలి కోట్లు అందించారు. ఈ చలి కోట్ల పంపిణీకి సాయం అందించిన అజ్ఞాత దాతకు స్ఫూర్తి సభ్యులు, వృద్ధులు ధన్యవాదములు తెలిపారు. సేవ చేయడం అనేది మంచి మార్గమని, ప్రతి ఒక్కరు సేవా మార్గంలో నడవాలని స్ఫూర్తి బృందం సభ్యులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు భాస్కర్, మారెళ్ల వాసు, హుమయున్, మోహన్ రెడ్డి, లలిత హోటల్ శివ, సాయి, రాజా హర్షవర్ధన్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# కురుకుంద గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం,

**ఆత్మకూరు నవంబర్ 12 : పల్లె వెలుగు న్యూస్** రైతులకు సాంకేతిక సమాచారం వ్యవసాయంలో అందించడానికి పొలం తెలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు, మంగళవారం మండల పరిధిలోని కురుకుంద కొట్టాల చెరువు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు, .ఈ సందర్భంగా ఏవో విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,



పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ,పట్టు పరిశ్రమ శాఖ అధికారి అరుణ , మరియు ఏ ఈ ఓ రాజశేఖర్, గ్రామ సర్పంచ్, రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు గ్రామ రైతులు హాజరై రబీ పంటలకు సంబంధించి మినుము ,వరి , శనగ, జొన్న, వేరుశనగ మరియు ఉల్లి పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించవలసిందిగా తెలియజేయడం జరిగింది, మరియు జనరల్ సబ్సిడీ కింద 33% సబ్సిడీపై మినుము విత్తనాలు మంజూరు చేయడం జరిగింది. మినుము పంట వేసే రైతులు తమ గ్రామాలలో రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లి రాయితీపై విత్తనాలు పొందవలసినదిగా తెలియజేయడం జరిగింది.

# సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్** )దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) (12.11.2024) శ్రీసాయి కృపా కూచిపూడి కళాక్షేత్రం, మహబూబ్నగర్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఈ కార్యక్రమములో వినాయక ప్రార్థన, ప్రణవాకారం, ఈశాగిరీశా, భో.. శంభో, శివాష్టకం తదితర అష్టకాలకు, గీతాలకు హిమబిందు, ఉషరాణి, అనుశ్రీ పల్లవి, భాగ్యలక్ష్మి, భవాని, శ్రీప్రియ, మమత, నవ్యశ్రీ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.

అలాగే రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ సృజన మరియు వారి బృందం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.

శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు



## ఘనంగా మల్లెలమ్మ తల్లి జాతర...



**ఆత్మకూరు నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్** ఆత్మకూరు పట్టణంలో గల కప్పల కుంట నందు ఉన్న మల్లేలమ్మ దేవాలయంలో ప్రెసిడెంట్ తిరుపతయ్య ఆధ్వర్యంలో మేదర్లందరూ కలిసి మల్లెలమ్మ తల్లి జాతరను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జాతరను ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో రెండో వారం మంగళవారం నాడు డప్పు తాళాలతో డ్రమ్స్ మేదరులందరూ కలిసి తమ కులదేవత అయిన మల్లెలమ్మ తల్లికీ బలిదానంగా పొట్టేళ్లను అర్పించి తమ కుల దేవత యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా తమ పిల్ల, పాపాలపై ఉండాలని కోరుకుంటూ మనస్ఫూర్తిగా పూజించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు చిన్న మంగయ్య,శంకర్, సిద్దయ్యఅందరూ పాల్గొన్నారు.

## రేపు ప్రజా ప్రతినిధులకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం



**మహానంది నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్** మహానంది మండలంలోని ప్రజా ప్రతినిధులకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పై 2024-2025 పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మహబూబ్ దౌల తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో 14 వతేదీ గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రామస్థాయిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండలంలోని ప్రజా ప్రతినిధులు ఈ శిక్షణ కార్యక్రమంకు తప్పక హాజరుకావాలన్నారు.

## మహానంది క్షేత్రంలో విద్యుత్ శాఖ ఎస్ఈ పూజలు



**మహానంది నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్ కుమార్ దంపతులు పూజలు నిర్వహించారు.శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామిఅమ్మవార్లను దర్శించుకొని,అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.పూజలు అనంతరం వేదపండితులు వేద ఆశీర్వచనం చేసి,తీర్థప్రసాదాలు అందజేశారు.వీరి వెంట మహానంది విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తరలి రండి.

**వి రమణ మాదిగ.**

**నందికొట్కూరు మండల ఇంచార్జ్.**



**నందికొట్కూరు నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్** ఉమ్మడి కర్నూలు జిల్లా నగరంలో కోల్స్ కళాశాల నందు ఈనెల 18 నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమమునకు భారీ ఎత్తున మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నందికొట్కూరు మండల ఇంచార్జ్ కెవి రమణ మాదిగ పిలుపునిచ్చారు. మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేసేందుకు ఎమ్మార్పీఎస్ నందికొట్కూరు మండల ఇన్చార్జ్ కె.వి రమణ మాదిగ, నందికొట్కూర్ కన్వీనర్ ప్రేమ్ రాజ్ మాదిగ, సీనియర్ నాయకులు విజ్జి మాదిగ ఆధ్వర్యంలో శాతనకోట, బొల్లవరం, దామగట్ల గ్రామాలలో పర్యటించారు. ఆయా గ్రామాల్లో మాదిగ ప్రజలతో సమావేశమై 18వ తేదీన కర్నూల్ నగరంలో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని ప్రజలకు అవగాహన కల్పిస్తూ జయప్రదం చేయాలని వారిని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శేషన్న మాదిగ, రాముడు మాదిగ, మల్యాల రమణ మాదిగ, నాగేశ్వరరావు మాదిగ,నాగరాజు మాదిగ, శాసనకోట కాటం శ్రీను మాదిగ, ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులలో రైతుల పొలాలకు వెళ్లే మట్టి రోడ్లు బాగు చేయాలి



**మహానంది నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్** మహానంది మండలంలోని గ్రామాల్లో రైతులు పొలాలకు వెళ్లే రహదారులు బాగాలేక ఇబ్బందులు పడుతున్నారని,ఉపాధి హామీ పథకం పనులతో అనుసంధానం చేసి మట్టి రోడ్లు బాగుచేయాలని నంద్యాల జిల్లా డ్వామా పీడి జనార్ధన్ రావును టిడిపి నాయకులు కోరారు.మంగళవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామం లోని వెలుగు కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బహిరంగ సామాజిక తనిఖీ కార్యక్రమంలో పీడీని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉల్లి మధు,యూనిట్ ఇన్చార్జి కాకర్ల శివ,టిడిపి నాయకులు గోపవరం శివ, లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచండి






**-ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందించండి**

**-విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పించండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 12 .పల్లె వెలుగు న్యూస్** ):జిల్లాలోని 86 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వసతి గృహాల సంక్షేమ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ఎస్సీ, బిసి రెసిడెన్షియల్, మైనారిటీ రెసిడెన్షియల్, గురుకులాల అధికారులు, వసతి గృహాల సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో పిల్లలను చదివించేందుకు పంపిస్తున్నారని వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత, మంచి అలవాట్లపై అవగాహన కల్పించడం, విద్యాబుద్ధులు నేర్పించడంపై సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. గతంలో తాను కొన్ని వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశానని అపరిశుభ్ర వాతావరణం, మెనూ ప్రకారం ఆహార పదార్థాలు లేకపోవడం, టాయిలెట్లు పరిశుభ్రంగా లేకపోవడం, కొన్ని చోట్ల టాయిలెట్లే లేకపోవడం గమనించానని... అత్యంత దయనీయ పరిస్థితులలో వసతి గృహాలు నెలకొన్నాయన్నారు. హాస్టలల్లో ఉన్న వసతులతోనే పరిశుభ్రంగా వుంచడంతో పాటు కనీస మౌలిక వసతుల ఏర్పాటుపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను ఖచ్చితంగా పిల్లలకి ఇవ్వాలని... ఇందులో తేడాలొస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మరుగుదొడ్లు, టాయిలెట్లను శుభ్రంగా ఉంచడంతోపాటు పారిశుద్ధ చర్యలు ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు చదువులో నైపుణ్య మెళుకువలను పెంపొందించి ఉత్తీర్ణత శాంతాన్ని పెంచేందుకు కృషి చేయాలని సంక్షేమ అధికారులను ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాలలో ప్రహరీ గోడలు, ఆర్వో ప్లాంట్లు, సివిల్ వర్క్ లు , పాత బిల్డింగులు, స్టాఫ్ క్వాటర్స్ లేవని రకరకాల సమస్యలు చెబుతున్నారని ఇందుకు సంబంధించిన దస్త్రాలు గత నాలుగు నెలల నుండి ఒక ప్రతిపాదన కూడా కలెక్టరేట్ నుండి ప్రధాన కార్యాలయాలకు వెళ్లలేదని తెలియజేస్తూ సంబంధిత సమస్యల ప్రతిపాదనలను మూడు రోజులలో తనకు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న సిఎస్ఆర్ నిధులతో త్రాగునీటి వసతి, టాయిలెట్ల నిర్మాణాలను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి వసతులు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.లి

ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బిసి వెల్ఫేర్ అధికారి ముస్తక్ అహమ్మద్, ఐటిడిఎ పిఓ వెంకట శివప్రసాద్, బిసి రెసిడెన్షియల్ వెల్ఫేర్ కన్వీనర్ ఫ్లోరా, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి, అన్ని ప్రభుత్వ వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ ఎస్ జి ఎఫ్ జట్టు జాతీయ స్థాయిలో సత్తా చాటాలి.

**రాజకుమారి గనియా.**

**నంద్యాల జిల్లా కలెక్టర్.**

**నంద్యాల ప్రతినిధి నవంబర్ 12 .పల్లె వెలుగు న్యూస్** జమ్ము కాశ్మీర్, దయుడమన్,సిల్వాస లలో జాతీయస్థాయిలో జరగబోయే ఎస్జీఎఫ్ అండర్ 17 బాల బాలికల ఫెన్సింగ్ క్రీడలలో ఏపీ ఎస్ జి ఎఫ్ జట్టు ఎంపికైన క్రీడాకారులు క్రీడల్లో అత్యుత్తమంగా రాణించి రాష్ట్రానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి తో కలిసి జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడలో పాల్గొని క్రీడాకారులకు యొక్క దుస్తులను కలెక్టర్ రాజకుమారి గనియా ఆవిష్కరించారు. ముందుగా నంద్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పేరుమల్ల శ్రీనాథ్ కలెక్టర్ ను కలిసి జాతీయస్థాయి క్రీడల యొక్క షెడ్యూల్, క్రీడాకారుల వివరాలు, వారికి అందుతున్న సౌకర్యాలను వివరించారు. అనంతరం అండర్ 17 బాల బాలికల పెన్సింగ్ జట్టు కోచ్, మేనేజర్లు గా వ్యవహరిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ విశ్వనాద్, కళ్యాణ్ రావులను, మరియు బాలబాలికల టేబుల్ టెన్నిస్ కోచ్ మేనేజర్ గా వ్యవహరిస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లూదిమా, రాజ్ కుమార్ లను మరియు క్రీడాకారులను కలెక్టర్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్స్ భరత్ రెడ్డి, చంద్ర పాల్గొన్నారు.



# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం. నవంబర్ 12 . పల్లె వెలుగు న్యూస్** శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) మంగళవారం సాయి కృపా కూచిపూడి కళాక్షేత్రం, మహబూబ్నగర్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో వినాయక ప్రార్థన, ప్రణవాకారం, ఈశాగిరీశా, భో... శంభో, శివాష్టకం తదితర అష్టకాలకు, గీతాలకు హిమబిందు, ఉషరాణి, అనుశ్రీ, పల్లవి, భాగ్యలక్ష్మి, భవాని, శ్రీప్రియ, మమత, నవ్యశ్రీ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.అలాగే రెండవ కార్యక్రమములో భాగంగా సృజన మరియు వారి బృందం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.

# ఏఐఎస్ఎఫ్ తాలూకా నూతన కమిటీ ఎన్నిక.

**తాలూకా అధ్యక్షులుగా వినోద్,**

**కార్యదర్శి గా దినేష్**




**నందికొట్కూరు నవంబర్ 12(పల్లె వెలుగు న్యూస్** నందికొట్కూర్ పట్టణంలోని మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ తాలూకా నూతన కమిటీ నియామకం కార్యక్రమాన్ని జిల్లా సహాయ కార్యదర్శి మహానంది ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ధనంజయ్,మాజీ జిల్లా అధ్యక్షుడు రఘురామమూర్తి, శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ ఎర్రి స్వామి పాల్గొన్నారు. అనంతరం 9 మందితో కూడిన నూతన తాలూకా కమిటీలో అధ్యక్షులుగా వినోద్, కార్యదర్శిగా దినేష్ లను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ధనుంజయ్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా నాయకులు ఆనంద్, సాయి, ముకుంద, కిరణ్, మనోహర్, భార్గవ్, శివ, చందు, కిరణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం లో నందీశ్వరస్వామికి విశేషపూజ



**శ్రీశైలం నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్**

లోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని సందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది.

ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది.

అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత సందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.

వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను వందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.



# 13న (నేడు) వీరబ్రహ్మేంద్రస్వామి 416వ జయంతి ఉత్సవాలు



కాలజ్ఞాన తత్వవేత్త శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 416 వ జయంతి ఉత్సవాలు బుధవారం బనగానపల్లె పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు నేలమఠం, అచ్చమాంబ మఠం, రవ్వలకొండ క్షేత్రం ఆలయ నిర్వాహకులు తెలిపారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు బాల్యం నందు బనగానపల్లెకు విచ్చేసి తన యుక్తవయసు వచ్చేవరకు బనగానపల్లెలోని శ్రీ గరిమిరెడ్డి అచ్చమాంబ ఇంటి యందు గోవుల కాపరిగా ఉంటూ రవ్వలకొండపై ఒక గవిలో కాలజ్ఞానం రచించారు. దీనితో ఈ ప్రాంతం బ్రహ్మంగారి నడయాడిన ప్రాంతంగా ప్రసిద్ధికెక్కింది. ప్రస్తుతం బనగానపల్లెలోని బ్రహ్మంగారు నివాసం వుండి, కాలజ్ఞాన ప్రతులుదాచిన ప్రాంతం శ్రీ అచ్చమాంబ మఠం గాను, బ్రహ్మంగారు ప్రతిష్టించిన శివలింగం కొలువైన ప్రాంతాన్ని నేలమఠం గాను,బ్రహ్మంగారు కాలజ్ఞానం రచించిన గవి ఉన్న రవ్వలకొండ రవ్వలకొండ క్షేత్రంగా ప్రసిద్ధి కెక్కాయి.ప్రతి ఏటా



కార్తీక శుద్ధ ద్వాదశి రోజున శ్రీ స్వాములవారు అవతరించిన పవిత్రమైన శుభదినాన ఆయన జయంతి వేడుకలు ఆయా ఆలయాల్లో ఘనంగా నిర్వహిస్తారు.



భక్తులందరూ శ్రీ స్వాముల వారిని దర్శించి-స్మరించి-తరించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులను పొందాలని వారు కోరారు.

# ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక




## మండలంలో జరిగిన పనుల్లో రూ.29121 రికవారికి పీడీ జనార్ధన్ రావు ఆదేశం

**మహానంది నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్**

మహానంది మండలంలో

మహానంది మండలం బుక్కాపురం పొదుపు భవనంవద్ద 18 వ విడత 2023-24 ఆర్థిక సంవత్సరం సామజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం ఎంపీడీవో మహబూబ్ దౌల అధ్యక్షతన నిర్వహించారు.అయితే ఈ సమావేశంలో అధికారులు ముందుకు కుర్చీల్లో ఆయా గ్రామాల రైతులుగానీ ,ప్రజాప్రతినిధులుగానీ,ఉపాధికి సంబంధించిన లబ్ధిదారులుగానీ కనిపించకపోవడంపై పీడీ జనార్ధన రావు ఎందుకు రాలేదంటూ అధికారులను ఆరా తీశారు.ప్రజావేదికలో మండలంలో జరిగిన మొత్తం 878 పనులకు(ఉపాధి,పంచాయతీ రాజ్,సోషల్ ఫారెస్ట్,సర్వశిక్షా అభియాన్)గాను 6,1790411 రూ/- లతో గ్రామస్థాయిలో చేపట్టిన పనులను పరిశీలించి,తనిఖీ నివేదికలు ప్రజా వేదికలో తెలియజేశారు.ప్రజా వేదికలో ఆరోపింపబడిన పనులపైన మండలం మొత్తం మీద రూ.29121 పీడీ రికవారికి ఆదేశించారు.ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ మండలంలో ఏటువంటి అవినీతి ఆరోపణలు రాకుండా ఉపాధి హామీ పథకం అమలు పారదర్శకంగా చేపట్టాలన్నారు.ఎవరు అవినీతి చేసిన విధులనుండి తొలగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,నంద్యాల ఏపీడి బాలాజీ నాయక్,ఆత్మకూరు ఏపీడి అన్వారా బేగం,జిల్లా విజిలెన్స్ అధికారి షీబా,సామాజిక తనిఖీ బృందం స్టేట్ రీసెర్చ్ పర్సన్ కాంతయ్య,ఏపీవో మనోహర్,ఏవో శ్రీనివాస్ రెడ్డి,ఈసీ రామేశ్వర్ రెడ్డి,సామాజిక తనిఖీ డిఆర్పీలు,టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.




# 'పునర్విభజన' సమ ప్రాతినిధ్యం కల్పించేనా?

వచ్చే ఏడాది జనగణన ప్రక్రియను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పలు అంశాలు తెరపైకి వస్తున్నాయి. అందులో ఒకటి మహిళా రిజర్వేషన్ చట్టం కాగా, రెండోది లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అమలు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల నియోజకవర్గాల సంఖ్య జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దేశంలో భిన్నత్వాన్ని, ప్రజాస్వామిక స్ఫూర్తిని చాటేలా చట్టసభల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సీట్ల కేటాయింపు ఉంటుంది. దేశ, రాష్ట్ర జనాభాను పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ సీట్ల సంఖ్యను నిర్ణయిస్తారు. కొత్తగా లెక్కించే జనాభా ఆధారంగా శాసనసభ, లోక్‌సభ సీట్లు పెరుగుతాయని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి. తద్వారా అన్ని ప్రాంతాలు, వర్గాలకు న్యాయబద్ధమైన హక్కుగా తగిన ప్రాతినిధ్యం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. మరి కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు మాత్రమే పరిమితమవుతుందా? లేక లోక్‌సభ, శాసనసభల సీట్ల సంఖ్యను కూడా పెంచుతుందా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఒకవేళ దేశంలో లోక్‌సభ సీట్లను పెంచితే మాత్రం దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. అందుకే దేశ ప్రజల దృష్టి 2025లో జరగనున్న జనాభా లెక్కలపై పడింది. ఈ నేపథ్యంలోనే వివిధ వర్గాలు, ప్రాంతాలకు పారదర్శక ప్రాతినిధ్యం లభించే దిశగా రానున్న జనాభా లెక్కలు ఓ మలుపుగా నిలవాల్సిన అవసరమున్నది.

పదేండ్లకోసారి జనగణన చేయడమనేది పాలన, ప్రణాళికలో చాలా ముఖ్యమైన ప్రక్రియ. జనాభా, ప్రజల స్థితిగతులు, అవసరాల ఆధారంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు, వనరుల పంపిణీకి జనగణన ఉపయోగపడుతుంది. అంతేకాకుండా నియోజకవర్గాల పునర్విభజనకు కూడా జనాభా లెక్కలే ప్రామాణికంగా నిలుస్తాయి. మన దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. మళ్లీ 2021లో జనగణన జరగాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా పడింది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం 2025 మొదటి త్రైమాసికంలో జనగణన ప్రారంభం కానున్నది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికత, డిజిటల్ గవర్నెన్స్ వల్ల ఏడాదిలోగా ప్రక్రియ సమర్థవంతంగా పూర్తవుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. సకాలంలో జనగణన పూర్తయితే నియోజకవర్గాల పునర్విభజనకు కూడా మార్గం సుగమమవుతుంది.

భారతదేశంలో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సుదీర్ఘమైన చరిత్ర ఉన్నది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల సరిహద్దులను నిర్ణయించేందుకు గాను డీలిమిటేషన్ ప్రక్రియను మొదటిసారిగా తీసుకొచ్చారు. స్వాతంత్ర్యానంతరం దేశంలో భిన్న ప్రాంతాల్లో, భిన్న స్థాయిలో జనాభా కలిగి ఉండటం, విభిన్న వర్గాలు ఉండటాన్ని దృష్టిలో పెట్టుకొని అందరికీ న్యాయబద్ధమైన ప్రాతినిధ్యం కల్పిస్తూ సమతుల్యత పాటించేందుకు వీలుగా ఈ ప్రక్రియను చేపట్టారు. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు.

అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జనాభా నియంత్రణ కార్యక్రమం దక్షిణాది రాష్ట్రాల్లో విజయవంతంగా అమలైంది. అందువల్ల ఉత్తరాదితో పోల్చితే దక్షిణాదిలో జనాభా పెరుగుదల రేటు తక్కువగా ఉన్నది. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే ఇందుకు సంబంధించిన చర్చ జరుగుతున్నది. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాల పునర్విభజన చేస్తే జనాభా నియంత్రణ, ఆర్థికాభివృద్ధిలో చైతన్యం కనబర్చిన రాష్ట్రాలుగా సీట్ల పెంపులో వెనుకబడిపోవడం ద్వారా దక్షిణాది రాష్ట్రాలు మూల్యం చెల్లించుకున్నట్టవుతుందని కొందరు పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా ఉండేందుకు 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు. లేకపోతే, జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తరాదిన సీట్లు భారీగా పెరిగి, లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గిపోతుందని అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితి ఎదురైతే దక్షిణాది రాష్ట్రాలకు ఆర్థిక వనరుల పంపిణీ, సామాజిక అభివృద్ధి, ముఖ్యంగా రాజకీయంగా, పాలనలో అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నేడు మండలస్థాయి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ మండలం 2025-26 ఆర్థిక సంవత్సరం నకు గాను గ్రామ పంచాయితీ ల అభివృద్ధి ప్రణాళికలు తయారు నిమిత్తం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం కర్నూలు జిల్లా పరిషత్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని ఆళ్లగడ్డ ఎం పి డి ఒ మహబూబ్ ఖాన్ మంగళవారం ప్రకటన లో తెలిపారు. 13 వ తేదీ అనగా బుధవారం ఉదయం 9 గం" లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనం నందు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమ నిర్వహణకు ఏర్పాటు చేయడం జరిగిందనారు. కావున ఆళ్లగడ్డ మండలం పరిధిలోని ఎంపిటిసి సభ్యులు, జెడ్పిటిసి సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్సులు, గ్రామైక్య సంఘ సభ్యులు, డిజిటల్ సహాయకులు అందరు హాజరు కావాలని ఆయన కోరారు.

# చదువు రాని మహిళ లను అక్షరాసులుగా తీర్చి దిద్దాలి

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 12, పల్లె వెలుగు న్యూస్** సమాజంలోని నిరక్షరాసులైన మహిళ లందరిని అక్షరాసులుగా మార్చే బాధ్యత వాలంటీర్లదే నని ఆడల్ట్ ఎడ్యూకేషన్ అధికారి ప్రతాప్, ఎంపిడిఓ మహబూబ్ ఖాన్ లు తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో లో అందరికీ అభ్యాసం, ఉల్లాస్ కార్యక్రమం పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు రాని 15 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరక్షరాసులకు సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల వరకు చదువు నేర్పించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం అన్నారు. పొదుపు గ్రూపు మహిళల్లో అనేకమంది మహిళలు సంతకం మాత్రమే నేర్చుకున్నారని, చదవడం రాకపోవడం వల్ల ఎన్నో సమస్యలు వస్తున్నాయని, ప్రతి ఒక్కరూ చదువడం, రాయడం నేర్చుకునే విధంగా వాలెంటరీ టిచర్లు కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎమ్ విజయగోపాల్, సిసిలు, వాలంటీర్ లు తదితరులు, పాల్గొన్నారు.

# అడవిలోకి చొరబడుతున్న 13ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

## రంపాలు, గొడ్డళ్లతో పాటు రెండు ఆటోలు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం




**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 12 పల్లె వెలుగు న్యూస్** చిత్తూరు జిల్లా కల్లూరు సమీపంలోని అడవుల్లోకి ఎర్రచందనం కోసం చొరబడుతున్న 13మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు, వారి నుంచి గొడ్డళ్లు, రంపాలు, రెండు ఆటోలు, ఒక మోటారు సైకిల్ లను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ జి. బాలిరెడ్డి తెలిపారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశంలో ఆర్ఐ(ఆపరేషన్స్) కే. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐలు కేఎస్ కే. లింగాధర్, వై. విశ్వనాథ్, స్థానిక అటవీ శాఖ ఎఫ్ బీఓ పీ.శ్రీదేవిల బృందం సోమవారం చిత్తూరు జిల్లా ఐరాల అటవీ ప్రాంతానికి చేరుకున్నారని చెప్పారు. అక్కడ నిషేధిత అటవీ ప్రాంతం వద్ద అడవిలోకి చొరబడేందుకు రెండు ఆటోలలోను, ఒక మోటారు సైకిల్ పై కొంత మంది వ్యక్తులు దిగారని, వారిని టాస్క్ ఫోర్సు సిబ్బంది చట్టుముట్టడంతో కొందరు పారిపోగా, 13మందిని పట్టుకోగలిగారని వివరించారు. వారి నుంచి 4పిడిలేని ఇనుప గొడ్డళ్లు, బారిస, రంపపు చుట్టలు స్వాధీనం చేసుకున్నారని అన్నారు. వారిలో 10మంది తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన వారు కాగా, మరొకరు కల్లకరుచ్చి జిల్లాకు చెందిన వారు, మరో ఇద్దరు చిత్తూరు టవునుకు చెందిన వ్యక్తులుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించగా, సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

# బ్రహ్మానంద చారిని అభినందించిన పావన నరసింహమూర్తి...

బనగానపల్లె మండలం పలుకూరు గ్రామానికి చెందిన శ్రీ జె కె ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారిని రవ్వల కొండకు చెందిన నరసింహా స్వామి ఆలయం వ్యవస్థాపక అధ్యక్షుడు పావన నరసింహమూర్తి బ్రహ్మానంద చారి సేవలు గుర్తించి ఘనంగా సన్మానించడం జరిగినది పావన నరసింహమూర్తి మాట్లాడుతూ సమాధి సేవే భగవంతుని సేవ అని 22 సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలు చేస్తున్న బ్రహ్మానంద చారిని అభినందించానని ఆయన అన్నారు నన్ను సన్మానించిన పవన్ నరసింహమూర్తికి పాల్గొన్న భక్త బృందానికి బ్రహ్మానంద చారి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సందీపైపుల బె డదలరామచంద్రారెడ్డి వెంకటరమణారెడ్డి వెంకట సుబ్బారెడ్డి దస్తగిరి కేఈ వెంకటసుబ్బయ్య గౌడ్ పలుకురు ఆంజనేయ స్వామి భక్త బృందం పాల్గొన్నారు.



## దయచేసి.. నన్ను అలా పిలవకండి! కమల్ హసన్ బహిరంగ లేఖ



కళాకారుడు కళ కంటే ఉన్నతమైన వాడు కాదు' అంటూ కమల్ హాసన్ కామెంట్ చేశారు. తాజాగా కమల్ తన జీవితంలో ఒక ఆసక్తికర నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయాన్ని పాటించాలని తన అభిమానులని, ఆరాధకులని, మీడియాని అందరిని ఉద్దేశించి ఒక బహిరంగ విన్నపం చేశారు. ఆ విన్నపం ఏంటంటే..

భారతీయ సినిమా చరిత్ర ఉన్నంత కాలం గర్వించదగ్గ కళాకారుడు 'కమల్ హాసన్' (%ఖుఝెుశ్రీ ఝుఖుఝఅ%). సినిమా అనేది సాహిత్యం అయితే ఆయనను చరిత్ర స్టార్‌గానో, హీరోగానో కాదు గొప్ప కళాకారుడిగా గుర్తించుకుంటుంది. కేవలం వర్సటైల్ యాక్టింగ్‌తోనే కాకుండా సినీ రంగంలో అనేక ప్రయోగాలతో రచయితగా, దర్శకుడిగా, నిర్మాతగా ఆయన స్థానం ఎవరెస్ట్. ఇటీవల 'కమల్ హాసన్' 70 ఏళ్ళలోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో ఆయన తన జీవితంలో ఒక ఆసక్తికర నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయాన్ని పాటించాలని తన అభిమానులని, ఆరాధకులని, మీడియాని అందరిని ఉద్దేశించి ఒక బహిరంగ విన్నపం చేశారు. ఆ విన్నపం ఏంటంటే..

కమల్ అభిమానులు ఆయనని ప్రేమగా "ఉలగనాయగన్" (%ఖశ్రీఖస్త్రు ఛీఝుఖస్త్రుఅ%) అని పిలుస్తారు. దాని అర్థం యూనివర్సల్ స్టార్. తెలుగులోనూ 'విశ్వనాయకుడు', 'లోకనాయకుడు' టైటిల్స్‌తో ఆయనని సంబోధిస్తారు. అయితే అలా పిలవడం కమల్‌కి ఇష్టం లేదని తెలిపారు.

ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ఆయన షేర్ చేస్తూ.. " అందరికి నమస్కారం, 'ఉలగనాయగన్' అని నన్ను ఎంతో ప్రేమతో పిలిచే అభిమానులు, కొలీగ్స్, అందరికి నేను వినయంగా రుణపడి ఉంటాను. మీ ప్రేమకి నేను ఎంతో కదిలించబడ్డాను. అయితే సినిమా అనేది ఒక కళ. నేను దానికి నిత్య విద్యార్థిని. ఎప్పటికి ఎదో ఒకటి నేర్చుకోవాలనే తాపత్రయంతోనే ఉంటాను. ఇదే ఇండస్ట్రీలో ఎందరో సృజనాత్మక కలిగిన కళాకారులు ఉన్నారు. కళాకారుడు కళ కంటే ఉన్నతంగా ఉండకూడదని నా వినయపూర్వకమైన నమ్మకం. నేను అనేక లోపాలను చేస్తాను, కొత్త విషయాలు నేర్చుకుంటూ ముందుకు వెళ్తాను. నా కర్తవ్యాలను నిరంతరం తెలుసుకుంటూ ఉంటాను. సో, నేను నా భారతీయ సహోదరులందరికి నన్ను 'ఉలగనాయగన్' అనే పేరుతో పిలవకండి అని వినమ్రంగా కోరుకుంటున్న. ఇక నుండి నన్ను కేవలం కమల్ హాసన్, కమల్, కేహెచ్ (%ఖన%) పేర్లతోనే సంభోదించండి" అంటూ కోరారు.

## 'జీబ్రా'కి మెగాస్టార్ ఇచ్చిన ట్యాగ్ లైన్ ఏంటో తెలుసా..

.టాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హైలీ యాంటిసిపేటెడ్ మల్టీ స్టారర్ చిత్రం 'జీబ్రా'. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్‌ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. 'జీబ్రా' మూవీ నవంబర్ 22న థియేటర్లలోకి గ్రాండ్‌గా విడుదలయ్యేందుకు ముస్తాబవుతోంది. మంగళవారం ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా మేకర్స్ నిర్వహించారు. ఈ ట్రైలర్ లాంచ్ కోసం 'జీబ్రా మెగా ఈవెంట్' అంటూ ఈవెంట్‌ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైలర్ విడుదల చేయడంతో పాటు.. సినిమాకు ట్యాగ్‌లైన్ కూడా మెగాస్టార్‌తో పెట్టించడం విశేషం. ఇంతకీ చిరు ఇచ్చిన ట్యాగ్‌లైన్ ఏమిటంటే.. 'సూపర్ హిట్ బొమ్మ'. 'జీబ్రా' సూపర్ హిట్ బొమ్మ అంటూ మెగాస్టార్ చెప్పడంతో.. వేదిక కరతాళ ధ్వనులతో నిండిపోయింది.

ఇక ఈ మెగా ఈవెంట్‌లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. "కొన్ని ఫంక్షన్స్‌కి రావడం ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. ప్రేమతో పిలిస్తే వస్తాను. నాకు ప్రేమ కావాలి, అభిమానం కావాలి. ఈ స్టేజ్‌పై నాకు ఆ ప్రేమ, అభిమానం మెండుగా లభిస్తుంది. ఇక్కడున్న ప్రతి ఒక్కరూ అంత ప్రేమ అభిమానం కురిపిస్తుంటే అది ఆస్వాదించడానికి నేను వచ్చినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ వేడుక ఇంత ఘనంగా జరగడానికి కారణమైన మీ అందరికీ నా అభినందనలు. కోవిడ్ సమయంలో ఎలాంటి సినిమాలు తీసి జనాలని రంజింపచేయాలనే ఒక మీమాంస ఇండస్ట్రీలో నెలకొంది. జనాలు ఓటీటీలో సినిమాలు చూడడం అలవాటు చేసుకున్న తర్వాత, పెద్ద సినిమాలకు, బిగ్ ఈవెంట్ సినిమాలు తప్పితే వాళ్ళని థియేటర్స్‌కి రప్పించడం చాలా కష్టమనే అభిప్రాయం వ్యక్తమైనప్పుడు ఇండస్ట్రీకి ఇదేం కష్టకాలం అనిపించింది. పెద్ద సినిమాలు ఆడినంత మాత్రాన అది ఇండస్ట్రీ కాదు, ఇక్కడ అన్ని సినిమాలు ఆడాలి, షూటింగ్‌లు జరుపుకోవాలని, ఉపాధి కల్పించాలి, ప్రతి ఒక్కరూ కళకళలాడాలి, అప్పుడే పరిశ్రమ సజావుగా కొనసాగుతూ ఉంటుందనే నాలాంటి వాళ్లకు ఒక చిన్న బెరుకు వచ్చింది. అయితే అవన్నీ కూడా కరెక్ట్ కాదని ప్రేక్షకులు నిరూపించారు. దానికి ఉదాహరణగా ఈ సంవత్సరం ప్రశాంత్ వర్మ, తేజ సజ్జా కలయికలో వచ్చిన 'హనుమాన్'. ఈ సినిమాతో ఈ సంవత్సరం శుభారంభమైంది. అది ఆల్ ఇండియా సినిమాగా గొప్ప విజయం సాధించింది. చిన్న సినిమాలని పెద్ద సినిమాలుగా మార్చారు మన తెలుగు ప్రేక్షకులు. తర్వాత వచ్చిన 'కమిటీ కుర్రాళ్ళు, డిజె టిల్లు, ఆయ్, మత్తువదలరా 2'తో పాటు ఈ దీపావళికి వచ్చిన 'లక్కీ భాస్కర్, క, అమరన్' ఎంతగానో ఆదరణ దక్కించుకున్నాయి. చిన్న, పెద్ద సినిమా అని కాదు.. ఈరోజు కంటెంట్ అనేది ఆయుపట్టు. కంటెంట్ బాగుండాలి. సినిమాలో ఎంటర్టైన్మెంట్ ఉండాలి. అది ఆస్వాదించడానికి ప్రేక్షకులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారు. సినిమాలు ఆడవు ప్రేక్షకులు ఓటీటికి అలవాటు పడిపోయారనే మాట అవాస్తవం. సినిమా బాగుంటే ప్రేక్షకులు థియేటర్స్‌కి వస్తారు. సినిమాని వాళ్ళకి మెప్పించేలా మనం చాకచక్యంగా తీయాలి.




'జీబ్రా' ట్రైలర్ చూసినప్పుడు మంచి కంటెంట్‌తో ఈ సినిమా వస్తుందని అర్థమైంది. ఇందులో చాలా మంచి ఎంటర్టైన్మెంట్, స్టార్ కాస్ట్ ఉంది. వండర్ ఫుల్ యాక్టర్స్ ఉన్నారు. మంచి ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు క్రైమ్ ఎలిమెంట్, ఫ్యామిలీ ఎలిమెంట్స్ కూడా ఉన్నాయి. కచ్చితంగా ఈ సినిమా 'సూపర్ హిట్ బొమ్మ' అవుతుంది. ఇందులో సత్య, ధనుంజయ, సత్యరాజ్ ఇలా చాలా మంచి నటులు ఉన్నారు. డాలీ తెలుగులో మంచి నటుడుగా స్థిరపడతాడని నమ్మకం ఉంది. సత్యదేవ్ నాకు ఇంకో తమ్ముడు. తను చూపించే ప్రేమలో ఎక్కడా కల్మషం ఉండదు. నిజమైన ఎమోషన్ ఉంటుంది. తను చెప్పినవన్నీ సత్యాలు. తన సినిమాలు చూస్తున్నప్పుడు చాలా ఇంటెన్స్‌గా పెర్ఫార్మ్ చేస్తున్నాడు అనిపిస్తుంది. తన వాయిస్‌లో రిచ్‌నెస్ వుంది. తను నటించిన 'బ్లఫ్ మాస్టర్' సినిమా చూసినప్పుడు నేను తెలుగు యాక్టర్ అనుకోలేదు. కానీ తను మన వైజాగ్ అబ్బాయి అని తెలిసినప్పుడు తనతో మాట్లాడాలనుకున్నాను. అప్పుడు కరోనా టైమ్. అయినా కూడా ఇంటికి పిలిపించుకుని అభినందించాను. అప్పుడే తనకి నేనంటే ఎంత ఇష్టమో చెప్పాడు. చెప్పడమే కాదు.. చూపించాడు కూడా. అప్పటి నుంచి మేము అప్పుడప్పుడు కలుస్తూనే ఉన్నాం. తను చాలా మంచి యాక్టర్. అయితే తనకి సరైన సినిమాలు పడటం లేదనిపించేది.

'గాడ్ ఫాదర్' సినిమాలో విలన్ రోల్‌లో తను అత్యద్భుతంగా చేస్తాడని నాకు నమ్మకం. నేను నమ్మకం పెట్టుకున్నట్లే ఆ సినిమాలో తను అద్భుతంగా రాణించాడు. ఫెంటాస్టిక్ పెర్ఫార్మన్స్ ఇచ్చాడు. సత్యదేవ్ లాంటి వెర్సటైల్ యాక్టర్స్ మనకి తెలుగులో కరువైపోయారు. తనకి భవిష్యత్తులో బోలెడన్ని అవకాశాలు వస్తాయి. 'జీబ్రా'లో తను చాలా అద్భుతమైన పెర్ఫార్మన్స్ ఇచ్చాడు. తనకి మరింత బ్రైట్ ఫ్యూచర్ ఏర్పడుతుందని భావిస్తున్నాను. తమ్ముడు సత్యదేవ్‌కి ఆల్ ది వెరీ బెస్ట్ చెప్తున్నాను. నిర్మాతలు బాల, దినేష్, ఎస్ ఎన్ రెడ్డి చాలా ప్యాషన్‌తో ఈ సినిమా తీశారు. డైరెక్టర్ ఈశ్వర్ కార్తీక్ 'పెంగ్విన్' సినిమా చూశాను. చాలా వండర్‌ఫుల్‌గా ఈ సినిమాను తీశారు. టీమ్ అందరికీ ఈ సినిమా అద్భుతమైన విజయం చేకూర్చాలని కోరుకుంటున్నాను. టీమ్‌లో ఉన్న ఉన్న ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నాను. ఆల్ ది వెరీ బెస్ట్" అని చెప్పుకొచ్చారు.

## నాకు 'కృష్ణతత్వం' అంటే ఏంటో నేర్పించింది ఆయనే..



సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన సెకండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ'తో అలరించడానికి సిద్ధంగా వున్నారు. 'గుణ 369'తో హిట్ కొట్టిన అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. నవంబర్ 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ని రానా దగ్గుబాటి, సందీప్ కిషన్‌లు కలిసి విడుదల చేశారు. ట్రైలర్ విడుదల అనంతరం

హీరో రానా దగ్గుబాటి మాట్లాడుతూ.. సాయి మాధవ్ బుర్రా గారు నాకు రుణపడి ఉన్నానని చెప్పారు. కానీ నేనే ఆయనకి రుణపడి ఉన్నాను. నాకు 'కృష్ణం వందే జగద్గురుం' సినిమాతో 'కృష్ణతత్వం' అంటే ఏంటో నేర్పించింది ఆయనే. ఆయనని ఎప్పుడు కలిసిన 'దేవుడంటే సాయం' అనే ఒక లైన్ గుర్తు ఉంటుంది. ఆ ఒక్క పదం నా జీవితాన్ని మార్చేసింది. ఆ రోజు నుంచి నాకు వీలైన ఏ సహాయం చేయాలనుకున్న చేస్తాను. అంత మంచి తత్వాన్ని నేర్పించిన సాయి మాధవ్ గారికి థాంక్యూ సో మచ్. ప్రశాంత్ వర్మ అమేజింగ్ రైటర్ అండ్ డైరెక్టర్. మోడ్రన్ జనరేషన్‌కి మైథాలజీ స్టోరీలు చెప్పడంలో మాస్టర్. ఈ కథని ఆయన రాయడం చాలా ఆనందంగా ఉంది. ఇది కృష్ణుడు, కంసుడు నుంచి స్ఫూర్తి పొంది రాసిన సోషల్ సినిమా అని తెలుస్తుంది. ఈ సినిమా డైరెక్టర్ అర్జున్ ప్రొడ్యూసర్ బాలకృష్ణ.. ఒకరు అర్జునుడు మరొకడు కృష్ణుడు. ఈ కాంబినేషన్లో వస్తున్న ఈ సినిమా డెఫినెట్‌గా ఒక స్పెషల్ మూవీ అవుతుంది. మానస మన తెలుగు అమ్మాయి. తెలుగులో మాట్లాడే అమ్మాయిని హీరోయిన్‌గా చూడటం చాలా ఆనందంగా ఉంది. ఈ వేడుకకి రావడానికి కారణం అశోక్. మహేష్ గారి డిసిప్లిన్ అండ్ సిన్సియారిటీ.. అశోక్ నాన్నగారైన జయదేవ్ గారి విజన్, ఎక్స్పోజర్.. ఈ రెండుంటే జీవితం అద్భుతంగా ఉంటుంది. అశోక్‌కి ఆల్ ద వెరీ బెస్ట్. 'హీరో' సినిమాలో తనను చూశాను. ఇప్పుడు ఈ ట్రైలర్ చూశాను. తనలో చాలా గ్రోత్ కనిపించింది. 22 నవంబర్ ఈ సినిమా థియేటర్లలోకి వస్తుంది. అందరూ సినిమాని ఎంజాయ్ చేయండి. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ అని అన్నారు.

హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ.. ప్రశాంత్ వర్మ గురించి అందరూ ఇంత గొప్పగా మాట్లాడుతుంటే చాలా గర్వంగా ఉంది. ప్రశాంత్ వర్మ దగ్గర ఉన్న కథల్లో ఇది నాకు మోస్ట్ ఎక్సైటింగ్ స్క్రిప్ట్. ఈ స్క్రిప్ట్‌ని అశోక్ చేయడం చాలా ఆనందంగా ఉంది. తన ఫస్ట్ సినిమా చూశాను. ఈ సినిమా ట్రైలర్ చూశాను. చాలా జెన్యూన్‌గా కష్టపడుతున్నాడు. ఇందులో హీరో, హీరోయిన్ క్యారెక్టర్స్ యూనిక్‌గా వున్నాయి. బిగ్ స్క్రీన్స్‌పై ఈ సినిమాను చూడటానికి చాలా ఉత్సాహంగా ఉన్నాను. అర్జున్ జంధ్యాల ఫస్ట్ సినిమా నాకు చాలా ఇష్టం. ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్నాను. జయదేవ్ గారు అంటే మాకు ఒక స్ఫూర్తి. ఆయన్ని నేరుగా కలవడం చాలా ఆనందంగా ఉంది. బాలకృష్ణగారి లాంటి మంచి ప్రొడ్యూసర్లకి థియేటర్లో మంచి డబ్బులు రావాలని కోరుకుంటున్నాను. మానస తెలుగు అమ్మాయి, మిస్ వరల్డ్. ఇందులో తన క్యారెక్టర్ చాలా బాగుంటుంది. ఈ వేడుక నేను రావడానికి కారణం శంకర్ గారు. నేను సత్యాని పెట్టుకుని 'వివాహ భోజనంబు' అని ఒక సినిమా తీద్దాం అనుకున్నప్పుడు అందరూ వద్దన్నారు. కానీ ఆ సినిమా రెండు రాష్ట్రాల రైట్స్‌ని శంకర్ గారు కొనుక్కున్నారు. తను ఒక ఐడియాని, కథని నమ్మి సినిమా చేసే డిస్ట్రిబ్యూటర్.. అలాంటి డిస్ట్రిబ్యూటర్ ఇండస్ట్రీకి అవసరం. చాలామందికి పెద్ద దిక్కు రానా. తను ప్రతి సినిమాకు వచ్చి సపోర్ట్ చేస్తారు. టీం అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్. ఈ సినిమా మంచి సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు.



హీరో అశోక్ గల్లా మాట్లాడుతూ.. ఈ వేడుకకు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. రానా గారు నాకు ఎప్పుడు సపోర్ట్ చేస్తారు. సందీప్ కిషన్ అన్న థాంక్యూ సో మచ్. ఇక్కడి వరకు రావడానికి కారణం ప్రశాంత్ వర్మ గారు. ఈ క్రెడిట్ అంతా ప్రశాంత్ గారికి వెళుతుంది. ఇంత అద్భుతమైన కథ అందించిన ప్రశాంత్ వర్మ గారికి థాంక్యూ సో మచ్. అర్జున్ గారు తన విజన్‌తో సినిమాని మరో రెండు మెట్లు పైకి తీసుకెళ్లారు. నాకు ఈ సినిమా ఇచ్చిన నిర్మాత బాలకృష్ణ గారికి థాంక్యూ సో మచ్. ట్రైలర్‌కు వచ్చిన రెస్పాన్స్ నాకు చాలా ఆనందంగా అనిపించింది. నవంబర్ 22న థియేటర్స్‌లో కలుద్దామని అన్నారు.

హీరోయిన్ మానస వారణాసి మాట్లాడుతూ.. ఇది ఒక కమర్షియల్ డివైన్ థ్రిల్లర్. ఈ సినిమాలో నాకు అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. అశోక్ గారు చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందాన్నిచ్చింది. ఇందులో ఫైట్ సీక్వెన్స్, డాన్స్ సీక్వెన్స్, సాంగ్స్ కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నాను. నన్ను ఎంతగానో గైడ్ చేసిన డైరెక్టర్‌కి థాంక్యూ సో మచ్. ఈ సినిమాల్లో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నవంబర్ 22న థియేటర్స్‌లో కలుద్దామని తెలిపారు.

## సింగం.. నరసింహం ఏం మాట్లాడుకున్నారంటే..



నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోన్న సెలబ్రిటీ టాక్ షో 'అన్‌స్టాపబుల్ సీజన్ 4' సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. తాజాగా కంగువా ప్రమోషన్స్‌లో భాగంగా హీరో సూర్యఈ షోలో పాల్గొన్నారు. తన కెరీర్, ఫ్యామిలీ గురించి ఎన్నో విషయాలు పంచుకున్నారు. కెరీర్ మొదట్లో తగిలిన ఎదురు దెబ్బల గురించి మాట్లాడారు. దీపికా పదుకొణె, సమంత మీ తదుపరి చిత్రంలో హీరోయిన్‌గా ఎవరిని ఎంచుకుంటారన్న ప్రశ్నకు జ్యోతికను హీరోయిన్‌గా పెట్టుకుంటానని చెప్పారు సూర్య. రాజమౌళి, సుకుమార్, సందీప్ రెడ్డి వంగా.. మల్టీస్టారర్ చిత్రానికి ఎవరు దర్శకత్వం వహిస్తే బాగుంటుందనే బాలయ్య ప్రశ్నకు చాలా తెలివిగా సమాధానమిచ్చారు సూర్య. 'నాకు అందరితో వర్క్ చేయాలనుంది. ముగ్గురు గొప్ప చిత్రాలు అందించారు. మల్టీస్టారర్ కాబట్టి మూడు భాగాలుగా చేద్దాం. ఒక్కో పార్టుకు ఒక్కొక్కరు దర్శకత్వం వహిస్తారు అన్నారు.

**దాని కోసమే సినిమాల్లోకి వచ్చా..**

అనుకోకుండా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన వ్యక్తుల్లో నేను ఒకడిని. నటుణ్ణి కావాలని కలలో కూడా అనుకోలేదు. నాన్న శివకుమార్ మంచి నటుడు. ఆయన దాదాపు 175 సినిమాల్లో యాక్ట్ చేశారు. నాకు గార్మెంట్ ఇండస్ట్రీపై ఆలోచన ఉండి ఆ రంగంలో స్థిరపడాలనుకున్నా. దానికి అవసరమైన పెట్టుబడిని నాన్నని అడగాలనుకున్నా. నాన్నకు తెలియకుండా రూ.25 వేలు అప్పు తీసుకున్నానని.. ఆరు నెలలు అయినా చెల్లించలేకపోయానని ఒకరోజు అమ్మ నాతో చెప్పారు. ఆ మాట విని షాకయ్యా దేవుడి దయ వల్ల ఆ సమయంలోనే దర్శకుడు వసంత్, మణిరత్నం మా ఇంటికి వచ్చారు. తాము తెరకెక్కిస్తోన్న సినిమాలో ఒక నటుడు వైదొలగాడని.. అతని స్థానంలో నన్ను తీసుకుంటామని అడిగారు. రూ. 50 వేలు జీతంగా ఇస్తామన్నారు. వెంటనే మణిరత్నం కాళ్లు పట్టుకొని ఆ డబ్బు తీసుకొని అమ్మకు ఇచ్చా. ఆ విధంగా డబ్బు కోసం నేను సినిమాల్లోకి వచ్చా. ప్రేక్షకులు చూపిస్తోన్న ఈ ప్రేమ చూశాక.. ఇక్కడే ఉండాలని నిర్ణయించుకున్నా. తెలుగు ప్రేక్షకులు నాపై చూపిస్తోన్న ప్రేమకు ఎంతో రుణపడి ఉంటా. పేద విద్యార్థుల కోసం 'అగరం' ఫౌండేషన్ నడిపిస్తున్నా. తెలుగువారు ఎంతోమంది విరాళాలు అందించారు. దాదాపు 14 ఏళ్లలో 6000 మంది విద్యార్థులకు మేము సాయం అందించాం.

**చాలా ముఖ్యమైన వ్యక్తి తను**

జ్యోతికపై ప్రేమ ఎక్కడ, ఎలా మొదలైందో మాక్కూడా తెలీదు. మేము మంచి స్నేహితులం. ఐ లవ్ యూ అని ప్రపోజ్ చేసుకోలేదు. కానీ, ఒకరిని విడిచి మరొకరు ఉండలేమని అర్థమైంది. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాం. పెద్దల అంగీకారం కోసం ఎదురు చూశాం. తల్లిదండ్రులకు ఇష్టం లేకుండా వివాహం చేసుకోవడం మాకు ఇష్టం లేదు. మా సోదరి వివాహమైన తర్వాత పెళ్లి చేసుకున్నాం. జ్యోతిక లేకుండా ఈ జీవితాన్ని నేను ఊహించుకోలేను. జ్యోతిక లేకపోతే నేను ఏమయ్యేవాడినో తెలియదు. ఇప్పుడు మా కుటుంబంలో ఎంతో ముఖ్యమైన వ్యక్తి తను. నా ఫ్రెండ్, గైడ్. ఆమె నా జీవితంలోకి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉన్నా.

**మొదటి సక్సెస్ కోసం ఎన్నేళ్లు పట్టిందంటే...**

నటుడు కావాలని ఎప్పుడూ అనుకోలేదు. మొదట్లో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నా. నా లుక్స్ గురించి చాలా మాటలు అన్నారు. నటుడి తనయుడు కాబట్టే నటుడు అయ్యాడని ఎంతో మంది కామెంట్లు చేశారు. కెమెరా వైపు చూడలేకపోయేవాడిని. డైలాగులు చెప్పలేకపోయేవాడిని. నా కుటుంబం కోసం నిలబడాలనుకున్నా. నా మొదటి ఎనిమిది సినిమాలు సరిగ్గా లేవు. మొదటి విజయాన్ని రుచి చూడటానికి దాదాపు ఐదేళ్లు పట్టింది. ఆ సమయంలో నా స్నేహితులతో కలిసి ఎంతోమంది గురువులను కలిశాను. సానుకూల దృక్పథం గురించి తెలుసుకున్నా. సమస్య ఏదైనా సరే తప్పకుండా పరిష్కారం ఉంటుందని. మనం బలంగా కోరుకుంటే ఏదైనా సాధించగలమని అర్థమైంది.

కార్తికి నాకు మధ్య రెండేళ్ల గ్యాప్ ఉంది. చిన్నతనంలో తనని బాగా ఏడిపించేవాడిని. రాత్రుళ్లు గదిలో లైట్స్ ఆపేసి.. కళ్లకు పౌడర్ రాసుకొని.. టార్చ్ లైట్ ముఖంపై వేసుకొని కార్తిని భయపెట్టేవాడిని. తను యూఎస్ వెళ్లినప్పుడు బాధగా అనిపించింది. దాదాపు మూడేళ్లు తను అక్కడే ఉన్నాడు. అప్పుడు మా మధ్య అనుబంధం పెరిగింది. కార్తి దుస్తులు నేను వేసుకుంటా. కానీ తను నా దుస్తులు వేసుకుంటే కోపం వచ్చేస్తుంది. తమ్ముడంటే నాకు చాలా ఇష్టం. తను ఉంటే ఎలాంటి సమస్య వచ్చినా నాకు ఇబ్బంది లేదు.

**క్రష్ ఎవరో చెప్పను...**

నా మొదటి క్రష్ ఎవరో చెప్పను కానీ అప్పుడు నా వయసు 14 ఏళ్లు. ఫోన్ లైన్‌లోకి వచ్చిన కార్తి 'మా అన్నకు నటి గౌతమి అంటే చాలా ఇష్టం' అని చెప్పాడు. దానికి సూర్య 'నువ్వు కార్తి కాదురా కత్తిరా' అన్నారు.

**వారితో మల్టీస్టారర్**

కమల్‌హాసన్, రజనీకాంత్ ఇద్దరికీ నేను వీరాభిమానిని. రజనీకాంత్ 1975లో ఇండస్ట్రీలోకి వచ్చారు. అదే ఏడాది నేను పుట్టాను. కమల్ హాసన్ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. మేము ముగ్గురం కలిసి మల్టీస్టారర్ చ్టేస్త బాగుంటుందని నా భావన.

## తనకు ప్రాణహాని ఉందని తెలిసి కూడా..

రాకేష్ వర్రే టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'జితేందర్ రెడ్డి' 'ఉయ్యాలా జంపాల, మజ్ను' సినిమాల దర్శకుడు విరించి వర్మ దర్శకత్వంలో 1980 కాలంలో జగిత్యాల చుట్టు పక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. ముదుగంటి క్రియేషన్స్‌పై ముదుగంటి రవీందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. నవంబర్ 8న ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈ సినిమా సక్సెస్‌ఫుల్‌గా థియేటర్లలో రన్ అవుతోంది. తాజాగా ఈ సినిమాని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చూసి 'జితేందర్ రెడ్డి'తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "గతంలో నేను, జితేందర్ రెడ్డి కలిసి భారతీయ జనతా పార్టీ యువ మోర్చాలో పనిచేసాము. ఆయన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మరియు అఖిల భారత విద్యా పరిషత్ కార్యకర్తగా వ్యవహరించారు. ఆయన అప్పట్లోనే పేద ప్రజలను, బడుగు బలహీన వర్గాల ప్రజలను సంఘటితం చేసి వాళ్ల కష్టాలను తెలుసుకొని, వాళ్ల కోసం నిలబడిన వ్యక్తి. జాతీయ భావజాలంతో, వీరోచిత పోరాట పటిమతో చరిత్రలో తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప వ్యక్తి జితేందర్ రెడ్డి. వరంగల్‌లో అప్పట్లో జరిగిన అటల్ బిహారీ వాజ్‌పేయి గారి సభకు తనవంతుగా జగిత్యాల ప్రాంతం నుంచి 50 బస్సుల ద్వారా పేద ప్రజలను, యువకులను సంఘటితం చేసి ఆ మీటింగ్‌ని విజయవంతం చేసిన వ్యక్తి జితేందర్ రెడ్డి. తనకు ప్రాణహాని ఉందని తెలిసి కూడా వెనుతిరగకుండా ప్రజల కోసం ప్రజలతో ఉంటూ పోరాటం చేసిన వ్యక్తి.

72 బుల్లెట్లు ఆయన శరీరంలోకి దింపి నక్సలైట్లు అయినను ఏవిధంగా హత్య చేశారు అనేది ఈ సినిమాలో చూపించడం జరిగింది. హింస ద్వారా ఏది సాధించలేము అని చెప్పడమే ఆయన ప్రయత్నం. ఇప్పటికీ ఎంతోమంది తుపాకుల ద్వారా హింసకు పూనుకుంటూ అనుకున్నది సాధించవచ్చు అనుకోవడం తప్పు. ఆ ఆలోచనను మార్చుకోవాలి అనే విధంగా ఉందీ సినిమా. జితేందర్ రెడ్డి తండ్రిగారైన ముదిగంటి మల్లారెడ్డి సాత్విక స్వభావులు. తన కుమారుడు పోరాటంలో చనిపోతాడు అని తెలిసి కూడా ఆయన ఎక్కడా



అడ్డుకోకుండా ప్రజల కోసం నిలబెట్టిన వ్యక్తి. ఈ రోజున రవీందర్ రెడ్డిగారు తన సోదరుడైన జితేందర్ రెడ్డి యొక్క చరిత్రను ప్రజలకు తెలియజేయాలి అనుకొని ఈ చిత్రాన్ని నిర్మించడం చాలా మంచి విషయం. ముఖ్యంగా రాకేష్ వర్రే జితేందర్ రెడ్డి పాత్రలో ఒదిగిపోయి చాలా చక్కగా నటించారు. అదేవిధంగా ఈ చిత్రాన్ని ఇంత చక్కగా దర్శకత్వం వహించినటువంటి విరించి వర్మకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. బాబాసాహెబ్ అంబేద్కర్‌గారి రాజ్యాంగం ద్వారా బుల్లెట్ కంటే బ్యాలెట్ గొప్పది అని చెప్పడం జరిగింది. కావున నక్సలైట్లు నక్సలిజం వదిలిపెట్టి ప్రజాస్వామ్యం వైపు రావాలని కోరుకుంటున్నానని చెప్పుకొచ్చారు.